RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 97 ISSUE NO : 97 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | గురువారం, అక్టోబర్, 2, 2025 Thursday, October,2, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /- |
|---|---|---|---|---|---|



## రక్షణరంగం అభివృద్ధికి వినూత్న వ్యవస్థ

**– రాజ్‌నాథ్ సింగ్**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1:** భారత రక్షణరంగంలో పరిశోధనను, అభివృద్ధిని బలోపేతం చేయడానికి వినూత్న వ్యవస్థను వృద్ధిచేస్తామని రక్షణ మంత్రిరాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. 'డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ 278వ ఆవిర్భావ దినోత్స వంలోఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ప్రస్తుత యుద్ధాల్లో ఆధునిక సాంకేతికత బాగా పెరిగిందని, ఇది మనకు ఆందోళ న కలిగించే విషయమని వ్యాఖ్యానించారు. కొత్తగా వస్తున్న సాంకేతికతలు ఏళ్లుగా జరిగిన పరిశోధన, అభివృద్ధి ఆధారంగా రూపొందించి నవనిరాజ్‌నాథ్ చెప్పారు. ఆ సాంకేతికతలను మనం కూడా అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మన చుట్టూ ఉన్న పరిస్థితులు మారిపోతున్నాయని, భద్రతా అవసరాలు పెరిగిపోయాయని వ్యాఖ్యానించారు. అందుకే రక్షణ బడ్జెట్ కూడా ఏటా పెరుగుతుందని అన్నారు. బడ్జెట్ పెరుగుదలతో దాన్ని తెలివిగా ఉపయోగించాల్సిన బాధ్యత రెట్టింపు అయ్యిందన్నారు. రక్షణరంగంలో సాంకేతిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రక్షణ మంత్రి చెప్పారు.

## భారతమాత సేవకే అంకితమైన ఆర్ఎస్ఎస్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1:** ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంట ర్‌లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తపాలా బిళ్ల, నాణెంను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ.. ముందుగా దేశ ప్రజలందరికీ నవ రాత్రి శుభాకాంక్షలు చెప్పారు. వందేళ్లు పూర్తి చేసుకున్న ఆర్ఎస్ఎస్, ఆర్ఎస్ఎస్ సేవకులకు అభినందనలు చెప్పారు. గత వందేళ్లలో ఆర్ఎస్ఎస్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిందని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ అంటే విజయం, ఆర్ఎస్ఎస్‌కు దేశమే ముఖ్యం అని చెప్పారు. దేశానికి సేవ చేసేందుకు సంఘ్ ఎప్పుడూ ముందుంటుందని వెల్లడించారు. దేశమే ప్రథమం అనేది సంఘ్ విధానం అని పేర్కొన్నారు.



### ఢిల్లీలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు
### తపాలా బిళ్ల, నాణెంను విడుదల చేసిన ప్రధాని

ఆర్ఎస్ఎస్ సేవకులు నిస్వార్థంగా పని చేస్తారని ప్రధాని చెప్పారు. మన సంస్కృతి, సంప్రదాయాలను సంఘ్ రక్షిస్తోందని, దేశ అభివృద్ధిలో ఆర్ఎస్ఎస్‌ది కీలకమైన పాత్ర అని అన్నారు. సంఘ్ దేశాభివృద్ధి కోసమే పని చేస్తోందని, కొందరు ఆర్ఎస్ఎస్‌పై తప్పుడు ప్రచారం చేసే ప్రయత్నం చేశారని చెప్పారు. ఆర్ఎస్ఎస్‌పైఎన్నో అక్రమ కేసులు పెట్టారని గుర్తుచేశారు. భారతమాత సేవకే ఆర్ఎస్ఎస్ అంకితమైందని వెల్లడించారు. ఆర్ఎస్ ఎస్‌ను1925లో నాగ్‌పూర్‌లో కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ స్థాపించారు. ఆర్ఎస్ఎస్ అనేది స్వచ్ఛంద సేవా ఆధారిత సామాజిక, సేవా కార్యక్ర మాలకు ప్రసిద్ధి చెందింది.

## సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనం దసరా..

### ప్రజలకు దసరా పండుగ విషెస్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,అక్టోబర్,01,తెలంగాణ దిశ:** దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని, చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా ఈ పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## కొత్త డీజీపీగా బాధ్యతలుచేపట్టిన శివధర్‌రెడ్డి






**హైదరాబాద్,అక్టోబర్,01,తెలంగాణ దిశ:** తెలంగాణ కొత్త డీజీపీగా శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. బుధవారంఉదయం లక్డీకాపూల్ లోని డీజీపీ కార్యాలయంలో శివధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండితుల ఆశీర్వాదం స్వీకరించి..డీజీపీగా బాధ్యతలు స్వీకరించారు. 1994 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి అయిన శివధర్ రెడ్డి తెలంగాణ 6వ డీజీపీగా నియమితులయ్యారు. తొలుత ఏపీ క్యాడర్ కు పనిచేసిన ఆయన.. 2014 రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు రీ అసైన్ అయ్యారు. ఐపీఎస్‌గా ఉత్తీర్ణులయ్యాక.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1996–2000 సంవత్సరాల్లో విశాఖ జిల్లాలోని అనకాపల్లి, నర్సీపట్నం, చింతపల్లి సబ్ డివిజన్లలో ఏఎస్పీగా పనిచేశారు.

## హైదరాబాద్‌లో పెరుగుతున్న క్రైమ్ కేసులు..!

### - నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో..




**హైదరాబాద్, అక్టోబర్ 1:** రాష్ట్రంలో నేరాలు.. ఘోరాలు గణనీయంగా పెరిగాయి. రోడ్డు ప్రమాదాల్లో మరణాల రేటు అదే స్థాయిలో ఉంది. ఫోర్జరీ మోసాల్లో హైదరాబాద్ అగ్రభాగాన నిలిచినట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో తన నివేదికలో వెల్లడించింది. దేశంలోని 16 ప్రధాన నగరాలతో పోలిస్తే భాగ్యనగరంలో ఫోర్జరీ, ఛీటింగ్ కేసులు ఎక్కువ సంఖ్యలో రికార్డు అయ్యాయి.

## ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు అస్వస్థత



**న్యూఢిల్లీ,అక్టోబర్,01:** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన్ను బెంగళూరులోని ఎంఎస్ రామయ్య ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన ఆస్పత్రి జనరల్ వార్డులో పొందుతున్నారు. ఖర్గేకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, కాగా.. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు పేర్కొన్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి కుదుటపడేవరకూ వైద్యుల పర్యవేక్షణలోనే ఉంటారని చెప్పారు.

## తెలంగాణలో 33% అధిక వర్షపాతం..!

**హైదరాబాద్,అక్టోబర్,01,తెలంగాణ దిశ:** రాష్ట్రంలో ఈ ఏడాది సాధారణం కంటే 33 శాతం అధిక వర్షపాతం నమోదైంది. సీజన్ ప్రారంభంలో వర్షాలు కురవక పోయినా.. ఆఖరులో భారీ వర్షాలతో పరిస్థితి పూర్తిగా మారి పోయింది. మొత్తం 988.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జూన్‌లో 20శాతం లోటు వర్షపాతంఉండడంతో రైతుల్లోనిరాశ కనిపించింది. అయితే జూలై నుంచి వర్షాలు ఊపందుకున్నాయి. మొత్తంగా ఇప్పటి వరకు 33శాతం అధిక వర్షపాతంనమోదైనట్లు వాతావరణ శాఖవెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా 293 మండలాల్లో అధిక వర్షపాతం నమోదు కాగా, 188 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది.



అధికారులకు,పాఠకులకు,
ప్రకటన కర్తలకు
మరియు
శ్రేయోభిలాషులకు..
తెలంగాణ దిశ
తెలుగు దినపత్రిక
దసరా
శుభాకాంక్షలు
ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్



# సంతాన లక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు...





**కుషాయిగూడ, అక్టోబర్ 01, (తెలంగాణ దిశ) :** కుషాయిగూడలో శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో దసరా నవరాత్రిఉత్సవాలు, ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా పదవ రోజుఅమ్మ వారు సంతాన లక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉత్సవాలలో స్వామి వారి తిరు కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ చైర్మన్ వుప్పల యాదగిరి రెడ్డి, కార్యనిర్వాహణా ధికారి మఠం వీరేశం, ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబెర్ పల్లె శ్రీకాంత్ రెడ్డి,ఆలయ మాజీ ధర్మకర్తలు మాదిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సింగిరెడ్డిశ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,వట్టికూటి లక్ష్మీనారాయణ, ఆలయ అర్చకులు బిటుకూరి లక్ష్మణచార్యులు, కలకోట వెంకట రమణచార్యులు, ఆరుట్ల నారాయణచార్యులు,ఆరుట్ల వేణు గోపాలచార్యులు, బిటుకూరి విజయసారధి ఆచార్య, (యజ్ఞచారి) అప్పారావు, శర్మ, మహేందర్, శ్రీ నివాస్, రాంనరేష్, రామకృష్ణ, ఉపేందర్, తాటి శ్రీనివాస్, బసంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడలో "ఏ ఏ ఫర్నిచర్ టౌన్" ఫర్నిచర్ షోరూం ప్రారంభం



**కుషాయిగూడ, అక్టోబర్ 01,తెలంగాణ దిశ:** కుషాయిగూడ పోచమ్మ గుడి ప్రక్కన జలందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన "ఏఏ ఫర్నిచర్ టౌన్" ఫర్నిచర్ షోరూంను ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి, ఎంపీలు ఈటెల రాజేందర్, రఘునందన్ రావుల చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, బొంతు శ్రీదేవి యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, ఎస్ ఎ. రహీమ్, చర్లపల్లి డివిజన్ బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ నేటి తరానికి మార్గదర్శకులు

## ఎమ్మెల్యే వివేకానంద్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 01, (తెలంగాణ దిశ) :** జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులను శాలువా, మెమోంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ నేటి తరానికి మార్గదర్శకులుగా ఉండాలన్నారు. నేటి తరం ఇంట్లోని వయోవృద్ధులను భారంగా కాకుండా వారితో ప్రేమగా ఉన్నట్లయితే జీవితంలోని ఆటుపోట్లను ఎలా ఎదుర్కోవాలో వారి నుండి తెలుసుకొని బంగారు భవిష్యత్తును రూపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్. నరసింహారెడ్డి, సలహాదారులు జి. బలవంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి ఆర్. మురళి గౌడ్, ముఖ్య ఉపాధ్యక్షులు లింగం గౌడ్, ఉపాధ్యక్షులు




నరహరి గౌడ్, ఎన్. నాగేష్ కుర్మ, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణాచారి, కమిటీ సభ్యులు బిక్షపతి గౌడ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు కుంట వేణు, ఆటో బలరాం, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి, నాయకులు నార్లకంటి శ్యామ్, నల్ల ప్రసాద్, నల్ల వేణు, భూపాల్ రెడ్డి, రాజు (చిన్న) పాల్గొన్నారు.

# కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కుషాయిగూడ, అక్టోబర్ 01, (తెలంగాణ దిశ) :** కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ ఇందిరా నగర్ (నాగార్జున నగర్)లో బుధవారం జరిగిన కాలనీ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరానగర్ కుటుంబాల భాగస్వామ్య ంతో నిర్మాణం పూర్తి చేసుకున్న కమ్యూనిటీ హాలు ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఇందిరానగర్ చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి వర్గం సభ్యులు బివినరసింహారెడ్డి, శివారెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కరా చారి, శ్రీనివాస్ రెడ్డిరాంప్రసాద్,వెంకట్రావు, సారా అనిల్ ముదిరాజ్ తదితజరులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి శాలువా కప్పిసత్కరించారు. ఈ కార్యక్రమంలోచర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి,నాయకులు నేమూరి మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, గంప కృష్ణ, సారావినోద్ ముదిరాజ్, ఎస్ఏ రహీం,మొగిలి రాఘవరెడ్డి, గడ్డల పాండు, మన్నే నరేష్, యావపురం రవి, దాసరి కనకయ్య, శ్రీశైలం, రాధాకృష్ణమూర్తి, నాగేశ్వరరావు, బిక్షపతిగౌడ్, కృష్ణంరాజు, జి. శ్రీనివాస్, జిమురళి, రమణ నాయక్, సీఎం రెడ్డి, ఏ వెంకటేష్, నాగూర్, ఎస్ ఎం. భాష, వెంకటేశ్వరరావు, బి. ప్రసాద్ రావు, బాపూజీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతి నగర్ అంబీర్ చెరువును కాపాడాలి

## బిఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ ఉప్పు జస్వంత్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 01, (తెలంగాణ దిశ) :** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ లోని అంబీర్ చెరువును కాపాడాలని ప్రగతిన గర్6వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జస్వంత్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ప్రగతి నగర్ లో మాట్లాడుతూ ప్రగతి నగర్ అంబీర్ చెరువు పరిరక్షణకు స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు గాని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకించి ఏర్పాటు చేసిన హైడ్రా పటిష్ట చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని అన్నారు.

అంబీర్ చెరువులో పలువురు వ్యక్తులు మాంసాకృత వ్యర్థాలు, వైద్య, గృహ, భవన నిర్మాణ వ్యర్థాలతో చెరువుని నింపి వేస్తున్నారని విమర్శించారు. వ్యాపార ప్ర యోజనాల కోసం కొందరు వ్యక్తులు అంబీర్ చెరువుకు ఉన్న కంచెను తొలగించి భవన నిర్మాణ వ్యర్థాలను నింపుతున్నారని వారిపై స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోకపోవడంతో అంబీర్ చెరువు మనుగడ ప్రశ్నార్థకంగా తయారవుతుందని వివరించారు. అంబీర్ సరస్సు చుట్టూ ఉన్నఫుట్పాత్ వ్యాపారస్తుల విక్రయాల కార ణంగా ప్రగతి నగర్ నుండి జేఎన్టీ యూ వెళ్లే ప్రధాన రహదారి లో తరచూ ట్రాఫిక్ జామ్ అవుతూ వాహనదారులు



ఇక్కట్ల ఎదుర్కొంటు న్నారని అన్నారు. ఇందుకుగా ను మున్సిపల్ కార్పొరేషన్ వాళ్లు ప్రతి వ్యాపారి నుండి 30 రూపా యలు వసూలు చేసుకోవ డంలో ఉన్నంత శ్రద్ధ చెరువులు కాపాడ డంలో లేకపోవడం శోచనీయమ న్నారు. అంబీర్ సరస్సులో గుర్రపు డెక్క చాలా వేగంగా పెరగడం వల్ల సరస్సుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, తద్వారా దోమలు విపరీతంగా సంతాన ఉత్పత్తి పెరిగిపోవడంతో ప్రగతి నగర్ వాసులకు పలు రకాల వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ఈ కారణంగా సరస్సు చుట్టూ ఉన్న నివాసితులు తమ ఇళ్ల ద్వారం తెరవాలంటేనే దోమల కారణంగా భయపడిపోతున్నారని తెలిపారు. దోమల విజృంభనతో పిల్లలు పలు రకాల వ్యాధులకు లోనవుతున్నారని కాబట్టి సరస్సు పరిరక్షణకు స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, హైడ్రా అధికారులు తగిన చర్యలు తీసుకొని సరస్సును కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

# నిజాంపేట్ లో ఘనంగా దసరా వేడుకలు





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 01, (తెలంగాణ దిశ) :** నిజాంపేట్ గ్రామంలో దసరా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నిజాంపేట్ లోని పురాతన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో బుధవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నిజాంపేట సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆలయంలో నిర్వహించిన కార్యక్రమాలకు సమన్వయం చేశారు.

అమ్మవారి ఆలయంలో శ్రీ కనకదుర్గమ్మ భక్తులకు మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చింది. భక్తులకు అన్ని రంగాలలో మహిషాసుర మర్దిని అమ్మవారు విజయాలను చేకూరుస్తుందని ఆకాంక్షించారు. అమ్మవారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు అయినవోలు వెంకట సత్యనారాయణ చార్యులు, అయినవోలు శాండిల్య ఆధ్వర్యంలో మహా పూర్ణాహుతి జరిపించారు. ఆలయంలో భజనకార్యక్రమాన్ని శ్రీమాన్ పీవీ సుబ్బారావు దివ్య గానామృతంతో అమ్మవారి యొక్క భజన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మేకల వెంకటేశం, కొలన్ భద్రారెడ్డి, బుర్ర అశోక్, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడియాల ఇందిరా,యాదిలాల్, ఫంగ శ్రీనివాసరావు, విష్ణువర్ధన్ రెడ్డి, బుర్ర చందు, జగన్ యాదవ్, వరగాని వాసు, కొలను లక్ష్మారెడ్డి, సురేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ప్రేమ్ కుమార్, మౌలేశ్వరరావు, నాగరాజు యాదవ్, శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, మీసాల శ్రీనివాసరాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్‌లో బతుకమ్మ తల్లి విగ్రహా ఆవిష్కరణ





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 01, (తెలంగాణ దిశ) :** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ లో బుధవారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంతరెడ్డి బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రకృతికి మమేకమై ప్రతి ఏటా నిర్వహించే బతుకమ్మను విగ్రహా రూపంలో ప్రతిష్టించడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ మాజీ ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డి, మేడ్చల్ వ్యవసాయ శాఖ డైరెక్టర్ మరికంటి భవాని, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలను రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండుగ వాతావరణంలో స్థానిక ప్రగతి నగర్ మహిళలు, బాలికలు పెద్ద సంఖ్యలో హాజరై ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహ ప్రాంగణంలో పాటలు పాడుతూ ఆటలు ఆడారు.

# నాగారం మున్సిపాలిటీలో ఘనంగా వాహన పూజలు






**నాగారం, అక్టోబర్ 01, (తెలంగాణ దిశ) :** నాగారం మున్సిపాలిటీ పరిధిలో వాహన పూజలు ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ ప్రధాన కార్యాలయంతో పాటు అన్ని వార్డు కార్యాలయాల్లో కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవలో ఉండే వాహనాల భద్రత, నిరంతర సేవా వినియోగం దృష్ట్యా ప్రతి సంవత్సరం ఈ విధంగా పూజలు నిర్వహించడం పరంపరగా కొనసాగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, మేనేజర్ సురేష్ రెడ్డి, రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, టౌన్ ప్లానింగ్ ఇంచార్జీ తిరుపతి రెడ్డి, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ శ్రీదేవి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ సాయిరాజ్,శానిటేషన్ విభాగం నుండి ప్రదీప్, ఏ. బాబు పాల్గొన్నారు. అదే విధంగా 20 వార్డుల వార్డు ఆఫీసర్లు, కార్యాలయ అందరూ సిబ్బంది, పరిశుభ్రత సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, అక్టోబర్ 01, (తెలంగాణ దిశ):** మనిషి తనలోని చెడు మీద నిత్య పోరాటం చేస్తూ మంచి దిశగా విజయం సాధించాలనే జీవన తాత్వికతను విజయ దశమి మనకు తెలియజేస్తుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. దసరా నాడు శుభసూచకంగా పాలపిట్టను దర్శించి, శమీ వృక్షానికి పూజచేసి, జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించుకుని వారి ఆశీర్వాదం తీసుకోవడం, గొప్ప భారతీయ సాంస్కృతిక ఆచారమని పేర్కొన్నారు. ఉప్పల్ ప్రజల జీవితాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానమున్నదని అన్నారు. అలాయ్ బలాయి తీసుకుని పరస్పర ప్రేమాభిమానాలను పంచుకోవడం ద్వారా దసరా పండుగ సందర్భంగా ప్రజల నడుమ సామాజిక సామరస్యం పరిడవిల్లుతుందని అన్నారు. ప్రజలు తాము నిర్వర్తించే వృత్తులకు సంబంధించిన ఉత్పత్తి పరికరాలను, వినియోగించే వాహనాలను ఆయుధ పూజ చేసి గౌరవించుకునే గొప్ప సంప్రదాయం దసరా ప్రత్యేకతగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.



# సంపాదకీయం

## దౌత్య విజయం !

షాంఘై సదస్సు ఎలా ఉన్నా దాని ఫలితాలు మాత్రం ఇండియా కోరుకున్నట్లుగానే కనిపిస్తున్నాయి. ప్రధానంగా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు కొంత అవమానకర పరిస్తితి తలెత్తింది. అలాగే ట్రంప్‌కు చురకు అంటించేలా మోడీ, జిన్‌పింగ్,పుతిన్‌లతో స్వేచ్ఛగా కలియతిరుగుతూ కనిపించారు. ఓ రకంగా భారత్, చైనాల మధ్య పెద్దగా సంబంధాలు లేవు. ఈ క్రమంలో తాజా సదస్సు ఓరకంగా ట్రంప్‌కు చెక్ పెట్టేలా ఉందనే భావించాలి. సుంకాలతో రెచ్చిపోతున్న ట్రంప్‌కు ఇది మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. అలాగే ట్రంప్ వ్యతిరేక వర్గం కూడా ఈ సదస్సు ద్వారా అమెరికాకు తీవ్రనష్టం కలిగించే వ్యవహారంగా భావిస్తోంది. ఇదే అదనుగా కొందరు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారు. ట్రంప్ భారీ సుంకాల మోతల దశలో చైనా వేదికగా సాగిన షాంఘై భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇకపోతే పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ సమక్షంలోనే షాంఘై సదస్సు వేదికపై భారతదేశానికి అత్యంత కీలకమైన దౌత్య విజయం దక్కింది. భారత్‌లోని కశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సు సంయుక్త తీర్మానంలో స్పందన వెలువడింది. ఇతర అంతర్జాతీయ విషయాలతో పాటు ఈ ఉగ్రదాడిని ప్రస్తావించిన షాంఘై సదస్సు విషయంలో భారతదేశానికి పూర్తి సంఘీభావం, సంపూర్ణ సహకారం ఉంటుందని ప్రకటించింది. రెండు నెలల క్రితం క్వింగ్డావో షాంఘైసదస్సులో తమ పట్టు నెగ్గకపోవడంతో వాకౌట్‌కు దిగిన భారత్ ఇప్పుడు తన పంతం నెగ్గించుకుంది. ఎప్రిల్ 22వ తేదీన పహల్గామ్ ఉగ్రదాడిని సభ్యదేశాలన్నీ ఖండిస్తున్నాయని తీర్మానంలో తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఇటువంటి ఉగ్రదాడులకు ప్రేరకులు పాత్రధారులు సూత్రధారులు ఎవరైనా సరైన శిక్షలకు విచారణకు అర్హులు, వారికి తగు శిక్ష పడాల్సిందే అని తెలిపారు. ఉగ్రవాదం వేర్పాటువాదం, తీవ్రవాదం పట్ల ఎటువంటి ఉపేక్ష తగదు. ఏ దేశం కూడా ఉగ్రవాద స్థావరాలకు వేదికలు కారాదు. ఈ క్రమంలో ఎక్కడైనా ప్రయత్నాలు జరిగితే అటువంటి చర్యలను ఆయా దేశాల ప్రభుత్వాలు మొగ్గలోనే తుడిచిపెట్టాల్సి ఉంటుందని ప్రకటించారు. ఉగ్రవాదానికి ఊతం ఇస్తోన్న దేశాలను కూడా ఉగ్రవాద దేశాలుగా ప్రకటించాల్సి ఉందనే భారత్ వాదనకు షాంఘై సదస్సు మద్దతు పలికింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఏ కోణంలో ఉన్నా అది గర్హనీయం అవుతుంది. ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ ప్రమాణాలు, సాకులు వెతకడం కుదరదు. కేవలం ఈ జటిల సమస్య పరిష్కారమే లక్ష్యంగా అంతర్జాతీయ సమాజం కలిసికట్టుగా సాగాల్సి ఉందని ఈ సదస్సు ద్వారా పిలుపు నిచ్చారు. ఇది ఓ రకంగా పాక్‌కు చెంపదెబ్బగా భావించాలి. అలాగే పాక్‌ను సమర్థించిన చైనాకు కూడా ఓ హెచ్చరికగా చూడాలి. మొత్తంగా ఈ రెండు విషయాల్లో భారత్ ఓ రకంగా దౌత్య విజజయం సాధించిందనే చెప్పాలి. ఎందుకంటే అంతకు ముందు రెండు నెలల క్రితం చైనాలోని క్వింగ్డావోలో జరిగిన షాంఘై సదస్సులో ఇటువంటి ప్రకటన లేకపోవడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాకౌట్ జరిపారు. ఇప్పుడు షాంఘై సదస్సు ద్వారానే భారత్ వాదనకు బలం చేకూరింది. షాంఘై వేదిక పై ప్రసంగించిన ప్రధాని మోడీ ఉగ్రవాదం అణచివేతలో శషభిషలు వద్దు, దాటివేతలు, ద్వంద్వ ప్రమాణాలు పనికి రావని తేల్చిచెప్పారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేలవ హాజరీ, చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ ఇతర దేశాల అధినేతలతో జరిగిన వార్షిక సదస్సులో ప్రధాని మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరు, కలిసికట్టు– పోరు మానవీయ కోణంలో జరిపే విద్యుక్త ధర్మంగా గుర్తు చేశారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోన్న ఇతరులకు ప్రధాని మోడీ ఈ వేదిక నుంచి నిర్దిష్ట హెచ్చరికలు చేశారని గుర్తించాలి. ఇకపోతే ఉగ్రవాదాన్ని భారత్ తిప్పికొడుతుంది. ఈ క్రమంలోనే భారత్ మే 10వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించింది. ఇతర దేశంలోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిందని గుర్తు చేశారు. ఇక్కడ మిత్రదేశాల కలయికతో సాగే ఎస్‌సిఒ అంటే సెక్యూరిటీ, కనెక్టివిటి ఆపర్చూనిటి అని భద్రతా అనుసంధాన సమాన అవకాశాల వేదిక ఇది కావాలని పిలుపు ఇచ్చారు. ఎస్‌సిఒ మరింత కీలక శక్తి కావల్సి ఉంది. ఇక్కడ నుంచి ప్రాంతీయ సహకారానికి, ప్రపంచ శాంతి సుస్థిరత భద్రతలకు సరైన పిలుపు వెలువడాల్సి ఉందన్నారు. ఎస్‌సిఒ నుంచి నాగరికతల పరిరక్షణ వేదిక కూడా ఏర్పాటు కావల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఇకపోతే చైనాలోనే జరిగిన ఈ వేదిక ద్వారా ప్రధాని మోడీ చైనా ప్రతిపాదిత బెల్ట్ రోడ్ ఇన్షియేటివ్ పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇతర దేశాల సార్వభౌమాధికారం, సమగ్రత, ప్రాదేశికతకు సవాలు విసిరే నిర్మాణాల పరస్పరం విశ్వాసం కోల్పోయే స్థితిక తీసుకువస్తాయని హెచ్చరించారు. ఈ దశలో ఆయన పాక్, చైనాలను కలిపి విమర్శించారు. ప్రధాని మోడీ తమ ప్రసంగంలో భారతదేశ ప్రగతి ప్రస్థానం వివరించారు. రిఫార్మ్ పర్‌ఫాం, ట్రాన్స్‌ఫామ్ ఆర్‌పిటితో కదులుతున్నామని, దీనిని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియచేస్తానని వివరించారు. మొత్తంగా ప్రత్యక్షంగా పాకిస్థాన్‌కు, పరోక్షంగా ట్రంప్‌కు షాంఘై సదస్సు ద్వారా భారత్ గట్టి సమాధానం ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. ఇది మన దౌత్య విజయంగా కూడా చూడాలి. అలాగే మన వ్యవహారాలు ఎలా ఉన్నా కలసి నాడవాలని చైనాకు కూడా సూచించారు. రష్యాతో తమ బంధం విడదీయరానిదని తేల్చి చెప్పారు. ట్రంప్ విధిస్తున్న సుంకాలను కలసికట్టుగా ఎదుర్కొనే అవకాశాలను పరోక్షంగా షాంఘై సదస్సు ప్రపంచానిక తెలిపింది. మిగతా దేశాలు కలిసి నడిస్తే నీ పెత్తనం సాగదన్న హెచ్చరికను తెలిపారు. అందుకే ట్రంప్ వ్యతిరేకులు దీనిని అప్పుడే ప్రస్తావిస్తూ రావడం గమనార్హం.

# మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా

# వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో లక్ష బెలూన్ల ప్రదర్శన

## సమాజానికి అవగాహన కల్పించేందుకే వినూత్న కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా హాజరైన కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి





**హైదరాబాద్, అక్టోబర్ 01, (తెలంగాణ దిశ) :** తెలంగాణలో మాదక ద్రవ్యాల వ్యాప్తిని నిరోధించేందుకు ప్రభుత్వం బహుముఖ చర్యలు తీసుకుంటుందని కార్మిక శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి అన్నా రు. బుధవారం సికింద్రాబాద్ జింఖానా మైదానంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో "సే నో టు డ్రగ్స్" పేరుతో నిర్వహించిన లక్ష బెలూన్ల ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు, సభ్యులు కలిసి రంగు రంగుల లక్ష బెలూన్లను ఆకాశంలోకి ఎగరవేశారు. ఈ వినూత్న ఆలోచన సమాజానికి అవగాహన కలిగిం చేందుకు ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ మాట్లాడుతూ అక్టోబర్ 1న వాసవి క్లబ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని డ్రగ్స్ అనే సామాజిక వ్యసనానికి వ్యతిరేకంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. మత్తు మందుల వినియోగం తెలంగాణలో ఆందోళనకర స్థాయిలో ఉందని అన్నారు. రాష్ట్రంలో సుమారు 64 వేల మంది ఇంజెక్షన్ రూపంలో హాని కర మత్తు మందులను వాడుతున్నారని తెలిపారు. అలాగే 15లక్షల మంది గంజాయి వంటి పదార్థాలకు బానిసలయ్యారని నివేదికలు చెబుతున్నాయని వివరించారు. ప్రజల్లో విస్తృతమైన అవగాహన కోసం లక్ష బెలూన్ల ప్రదర్శన నిర్వహించామని తెలిపారు. స్వర్గీయ కె.సి.గుప్తా 1961లో హైదరాబాద్‌లో స్థాపించిన వాసవి క్లబ్ ప్రస్తుతం దేశ, విదేశాలలో రెండు వేల క్లబ్బులు, లక్ష మందికి పైగా సభ్యులతో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ సంవ త్సరం పలు జాతీయ సంస్థలతో ఒప్పందాలు చేసుకొని మానసిక దివ్యాంగుల సేవలు అందించామని తెలిపారు. అదే విధంగా నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. జాతీయ భావాల ప్రేరణ కోసం 3600 అడుగుల పొడవైన జాతీయ జెండాను ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలోని పలు నగరాలలో ప్రదర్శించామని ఆయన గుర్తు చేశారు.

# దుర్మార్గంపై ధర్మం విజయాన్ని సూచించే

# పవిత్రమైన పండుగ విజయదశమి

## మహిళా కాంగ్రెస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షురాలు నరెడ్ల నీరజ రెడ్డి



**చర్లపల్లి, అక్టోబర్ 01, (తెలంగాణ దిశ) :**దుర్మార్గంపై ధర్మం విజయాన్ని సూచించే పవిత్రమైన పండుగ విజయదశమి అని మహిళా కాంగ్రెస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షురాలు నరెడ్ల నీరజ రెడ్డి అన్నారు. విజయదశమి పండుగ శుభ సమయంలో ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ దుర్మార్గంపై ధర్మం, అజ్ఞానంపై జ్ఞానం, అన్యాయంపై న్యాయం విజయాన్ని సూచిస్తుందన్నారు. సమాజంలో ఐక్యత, సమానత్వం, న్యాయం, శాంతి విలువలను మరింతగా బలోపేతం చేసేందుకు ఈ పండుగ స్ఫూర్తినిస్తుందన్నారు. ప్రజలందరి జీవితాల్లో సంతోషం, సాఫల్యం, సిరిసంపదలు నిండాలని ఆమె ఆకాంక్షించారు. దసరా పండుగను సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలని ఆమె సూచించారు. సమాజంలో పరస్పర సౌభ్రాత్రుత్వాన్ని పెంపొందించుకోవాలని పిలుపు నిచ్చారు. సత్యం, న్యాయం ఎప్పటికీ గెలుస్తాయనే సందేశాన్ని ఈపండుగ మనందరికీ గుర్తు చేస్తుందన్నారు. సమాజంలో శాంతి, సమానత్వం, ఐక్యత బలోపేతానికి ఈ దసరా స్ఫూర్తిని ఇస్తుందన్నారు.
ప్రజలందరి జీవితాల్లో సంతోషం, సిరిసంపదలు, ఆరోగ్యం నిండాలని ఆమెఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసం కృషిచేస్తుందని, ఈ దసరా నాడు ధర్మం గెలుస్తుందని, అణగారిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని నమ్మకాన్ని ఆమె వ్యక్తం చేశారు. దసరా నాడు శుభ సూచకంగా పాలపిట్టను దర్శించి, శమీ వృక్షానికి పూజ చేసి,జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించుకుని వారి ఆశీర్వాదం తీసుకోవడం, గొప్ప భారతీయ సాంస్కృతిక ఆచారమని ఆమె పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానమున్నదని అన్నారు.
అలాయ్ బలాయి తీసుకుని పరస్పర ప్రేమాభిమానాలను పంచుకోవడం ద్వారా దసరా పండుగ సందర్భంగా ప్రజల నడుమ సామాజిక సామరస్యం పరిడవిల్లుతుందని అన్నారు. ప్రజలు తాము నిర్వర్తించే వృత్తులకు సంబంధించిన ఉత్పత్తి పరికరాలను, వినియోగించే వాహనాలను ఆయుధ పూజ చేసి గౌరవించుకునే గొప్ప సంప్రదాయం దసరా ప్రత్యేకతగా ఆమె పేర్కొన్నారు.

# సీనియర్ పౌరుల సంక్షేమం కోసం ప్రత్యేక కృషి చేస్తా..






## - ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

**ఏఎస్ రావునగర్, అక్టోబర్ 01, (తెలంగాణ దిశ):** సీనియర్‌పౌరుల సంక్షేమం కోసం ప్రత్యేక కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. అంతర్జాతీయ సీనియర్ సిటిజన్ దినోత్సవం సందర్భంగా బుధవారం డాక్టర్ ఏఎస్ రావునగర్ సీనియర్ సిటిజన్ కార్యాలయంలో జరిగిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లు సమాజానికి దారి చూపించే మార్గ దర్శకులన్నారు. మీకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తనను సంప్రదించాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు తలెత్తితే సంబంధిత అధికారులతో చర్చించి, మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధులు జ్ఞాపికను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే హామీతో సీనియర్ సిటిజన్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో సీనియర్ సిటిజన్స్ నాయకులు రామానుజం, దయానంద్, ఠాగూర్ వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయ దశమి విజయానికి ప్రతీక



## కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్

**చర్లపల్లి, అక్టోబర్ 01, (తెలంగాణ దిశ) :** విజయ దశమి విజయానికి ప్రతీకగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ అన్నారు. బుధవారం చర్లపల్లిలోని ఆయన ఫ్యాక్టరీలో విజయ దశమి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా అనేది చెడును జయించి మంచిని సాధించడమేనన్నారు. జ్ఞానం యొక్క విజయాన్ని చాటి చెప్పడం వంటి సంస్కృతులకు ప్రాధాన్యం వహిస్తుంద న్నారు.
మహిషాసురునిపై దుర్గామాత సాధించిన విజయానికి గుర్తుగా అమ్మవారిని కొలుస్తూ తలుస్తూ దేవీ శరన్నవరాత్రులను వివిధ అలంకరణలతో అలంకరించి , అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని అన్నారు. ప్రజలందరికీ అమ్మవారి కరుణ కటాక్షాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. అమ్మవారి చల్లని చూపులు మన అందరిపై ఉండాలని అన్నారు. ప్రజలందరికీ అన్నింటా విజయం సిద్ధించాలని కోరారు.
ఈ దసరా పండగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని అన్నారు. ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, అజీజ్ మేఘరాజు, లింగం, ముఖీమ్ బి. నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి అంటేనే విజయం

## జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

### మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 01, (తెలంగాణ దిశ):** దసరా (విజయదశమి) పండగ విజయానికి ప్రతీకగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. దసరా అనేది చెడును జయించి మంచిని సాధించడం జ్ఞానం యొక్క విజయాన్ని చాటి చెప్పడం వంటి సంస్కృతులకు ప్రాధాన్యం వహిస్తుంది. మహిషాసురునిపై దుర్గా మాత సాధించిన విజయానికి గుర్తుగా అమ్మవారిని కొలుస్తూ తలుస్తూ దేవీ శరన్నవరాత్రులను వివిధ అలంకరణలతో అలంకరించి , అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని, ప్రజలందరికీ అమ్మవారి కరుణ కటాక్షాలు కలగాలని అమ్మవారి చల్లని చూపులు మన అందరిపై ఉండాలని, జిల్లా ప్రజలందరికీ అన్నింటా విజయం సిద్ధించాలని కోరుకుంటూ, ఈ దసరా పండగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షిస్తూకలెక్టర్ మాను చౌదరి జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# భర్తను హత్య చేసిన భార్య..

## పరిహారం కోసం పులి చంపిందని నమ్మించేందుకు యత్నం

బెంగళూరు: ఒక మహిళ తనభర్తను హత్య చేసింది. పరిహారం కోసం పులి దాడిలో మరణించినట్లు నమ్మించేందుకు ప్రయత్నించింది. అటవీ శాఖ సిబ్బంది, పోలీసులు ఆ వ్యక్తి మృతదేహాన్ని పేడ కుప్ప నుంచి వెలికితీశారు. కర్ణాటకలోని మైసూరు జిల్లాలో ఈ సంఘటన జరిగింది. హున్సూరు తాలూకాలోని చిక్కహెజ్జూర్ గ్రామానికి చెందిన 45 ఏళ్ల వెంకటస్వామి, సల్లపురి భార్యాభర్తలు. అరెకా గింజ తోటల్లో కూలీలుగా వారు పనిచేస్తున్నారు. కాగా, హెజ్జూర్ గ్రామంలో ఒక పులి కనిపించింది. అటవీ జంతువుల దాడి బాధితులకు ప్రభుత్వం రూ.15 లక్షల పరిహారం ఇస్తుందని తోటి కూలీలు మాట్లాడుకోవడాన్ని సల్లపురి విన్నది. దీంతో భారీ పరిహారం కోసం భర్తను హత్య చేయాలని ఆమె ప్లాన్ చేసింది. ఆహారంలో విషం కలిపి భర్త వెంకటస్వామిని హత్య చేసింది. ఇంటి వెనుక ఉన్న పేడ కుప్పలో మృతదేహాన్ని దాచింది. మరోవైపు ఇంటినుంచి బయటకు వెళ్లిన తన భర్త అదృశ్యమయ్యాడని ఆ మహిళ వాపోయింది. గ్రామంలో తిరుగుతున్న పులి అతడ్ని ఈడ్చుకెళ్లి చంపి ఉంటుందని పోలీసుల వద్ద గగ్గోలు పెట్టింది. దీంతో అటవీ శాఖ సిబ్బంది, పోలీసులు కలిసి ఆమెతో పాటు జోరు వానలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. అయితే వెంకటస్వామి అదృశ్యమైనట్లు భార్య చెప్పిన ప్రాంతంలో అతడి మృతదేహం లభించలేదు.

# ట్రంప్ చెలగాటం..భారత్‌కు ఇరకాటం




## అమెరికాతో జాగ్రత్తగా ఉండడమే మేలు

వాషింగ్టన్, :అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హఠాత్తుగా భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం , తరవాత స్నేహం కోసం అర్రులు చాచడం చూస్తుంటే ఇదంతా ఓ వ్యూహం ప్రకారమే చేస్తున్నారని తెలుసుకోవచ్చు. బెదిరించి గుప్పిట్లో పెట్టుకోవడం లేదా మరేదో కారణంగా చూడాలి. ఒక దశలో ఆయన ఐరోపా సమాఖ్యకు కూడా భారత్‌పై 100శాతం పన్నులు విధించాలని డిమాండ్ చేశారు. మాస్కోను శిక్షించాలంటే ఇలా చేయాలంటూ ఓ వింత వాదన వినిపించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ తన మిత్రుడని.. భారత్‌తో ఓ ఒప్పందం కుదురుతుందని మళ్లీ స్వరం మార్చారు. గతంలో అమెరికా ఇటువంటి వైఖరిని అనుసరించడాన్ని భారత్ చూసింది. భారత్ విషయంలో తియ్యటి కబుర్లు చెబుతూనే.. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పుతున్నారు. ఇదంతా ఆపరేషన్ సిందూర్ తరవాత గమనించవచ్చు. మరో రకంగా చెప్పాలంటే ప్రపంచాన్ని గుప్పిట పెట్టుకునే క్రమంలో చేస్తున్న విన్యాసంగా చూడాలి. ఎందుకంటే ట్రంప్ మాటలు నిజమే అని నమ్మడం ప్రమాదకరమని విదేశీ నిపుణులు సయితం అభిప్రాయపడ్డారు. సరళంగా జరుగుతున్న భారత్‌-అమెరికా వాణిజ్య చర్చలు ఆయన పరస్పర విరుద్ధ ప్రకటనల కారణంగా సంక్లిష్టంగా మార్చారు. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పడం, భారత్‌తో చర్చలు జరుపుతానని చెప్పడం, టారిఫ్‌లను 50శాతానికి పెంచడం దీనికి బలమైన ఉదాహరణలు అన్నారు. భారత్‌ను యూరోపియన్ యూనియన్ వ్యతిరేక ట్రాప్‌లోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నారు. అంటే అధికార బలంతో పరస్పర అంగీకారంతో ఒప్పందాలు చేసుకొనేలా ఒత్తిడి పెంచడం కావచ్చు. నిజంగానే ఇలాంటి ఒప్పందాలు చేసుకొంటే భారత్‌కు ఎటువంటి ప్రయోజనం ఉండదని నిపుణులు చెప్పారు. ట్రంప్ చేష్టలను తాత్కాలికంగా ఆపినా మన ఎగుమతిదారులకు కష్టాలు తప్పవు. భవిష్యత్తులో అమెరికా కుట్రలకు బలి కాకుండా ఉండలేమని కూడా గ్రహించాలి. ఇలాంటి డీల్స్‌ను తప్పించుకోవాలంటే అమెరికా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, ఔషధాలు, ఆటోమొబైల్ మార్కెట్లలో మన దేశ ఉత్పత్తులకు ఎంత అవకాశాలు దక్కుతున్నాయో అన్న అంశంపై భారత్ తొలుత స్పష్టత తెచ్చుకోవాలి. ఎందుకంటే టారిఫ్‌ల పెంపు ఇప్పటికే ఎగుమతులు, జీడీపీ అంచనాలపై ప్రభావం చూపించాయి. కచ్చితంగా చర్చలు జరిపే బృందం ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లను వెనక్కి తీసుకొనేటట్లు-, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలు, బలమైన మార్కెట్ అనుమతులు సాధించేందుకు ఒత్తిడి పెంచాల్సి ఉంటుంది. లేకపోతే మనకు అందే ప్రతి రాయితీని ట్రంప్ ఒక్క పోస్టుతో దూరం చేసే ప్రమాదం ఉంది. 2030 నాటికి ఇరుదేశాల వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చేలా ప్రయత్నాలు చేయాలి. ఈక్రమంలో అమెరికా చేపట్టిన నాన్ టారిఫ్ చర్యలను కూడా పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. వీటిల్లో కస్టమ్స్ వాల్యుయేషన్ నిబంధనలు, దిగుమతి లైసెన్స్‌లు, వాణిజ్య సంబంధిత పెట్టుబడుల్లో సమస్యలు వంటివి పరిష్కరించుకోవాలి. ఈ ఒప్పందం భారత్ ఆర్థిక శక్తిసామర్థ్యాలు, లౌక్యానికి చిహ్నంగా ఉంటుంది. ట్రంప్‌నకు పట్టు విడుపులతో ఇతర దేశాలతో ఆటలాడటం సరదా కావచ్చు.. కానీ మనకు జీవన్మరణ సమస్యగా మారుతుందని చూడాలి.

# ఈఎంఐ కట్టలేదా? ఇక మీ ఫోన్ లాక్..

## కొత్త నిబంధనలకు ఆర్బీఐ కసరత్తు!



- లోన్ కట్టకపోతే ఫోన్లు లాక్ చేసేందుకు ఆర్బీఐ సన్నాహాలు
- చిన్న రుణాల రికవరీ కోసం కొత్త మార్గదర్శకాలు
- గతంలో నిలిపేసిన విధానానికి మళ్లీ పచ్చజెండా
- వినియోగదారుడి అనుమతి తప్పనిసరి, డేటాకు రక్షణ
- బజాజ్ ఫైనాన్స్ వంటి సంస్థలకు ప్రయోజనం

ఈఎంఐపై మొబైల్ ఫోన్ కొనుగోలు చేసిన వారు బకాయిలు చెల్లించడంలో విఫలమైతే, వారి ఫోన్లను దూరం నుంచే లాక్ చేసేందుకు రుణ సంస్థలకు అనుమతి ఇవ్వాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) యోచిస్తోంది. మొండి బకాయిలను తగ్గించే లక్ష్యంతో ఈ మేరకు కొత్త మార్గదర్శకాలను సిద్ధం చేస్తున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. దేశంలో చిన్న మొత్తాల రుణాల ఎగవేతలు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని అరికట్టేందుకు ఆర్బీఐ ఈ చర్యలు చేపడుతోంది. గతంలో కొన్ని ఫైనాన్స్ కంపెనీలు అనుసరించిన ఈ విధానాన్ని ఆర్బీఐ గతేడాది నిలిపివేసింది. అయితే, ఇప్పుడు రుణ సంస్థలతో సంప్రదింపులు జరిపి, పటిష్ఠమైన నిబంధనలతో కూడిన మార్గదర్శకాలను తన 'ఫెయిర్ ప్రాక్టీసెస్ కోడ్'లో చేర్చనుంది. రాబోయే కొద్ది నెలల్లోనే ఈ కొత్త నిబంధనలు వెలువడే అవకాశం ఉంది. ఈ కొత్త నిబంధనల ప్రకారం, రుణం ఇచ్చే సమయంలోనే ఫోన్‌ను లాక్ చేసే అవకాశంపై వినియోగదారుడి నుంచి ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పనిసరి. అలాగే, ఫోన్‌ను లాక్ చేసినప్పటికీ, అందులోని వ్యక్తిగత డేటాను యాక్సెస్ చేసే అధికారం రుణ సంస్థలకు ఉండదు. "వినియోగదారుల డేటాకు రక్షణ కల్పిస్తూనే, రుణాల రికవరీకి వీలు కల్పించడమే తమ ఉద్దేశం" అని ఒక అధికారి తెలిపారు. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే బజాజ్ ఫైనాన్స్, డీఎంఐ ఫైనాన్స్, చోళమండలం ఫైనాన్స్ వంటి సంస్థలకు ప్రయోజనం చేకూరుతుంది. ముఖ్యంగా రూ. లక్షలోపు రుణాల్లో ఎగవేతలు ఎక్కువగా ఉన్నాయని, ఈ విధానం ద్వారా రికవరీలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. 2024 నాటి ఒక అధ్యయనం ప్రకారం, దేశంలో అమ్ముడయ్యే ఎలక్ట్రానిక్ వస్తువుల్లో మూడింట ఒక వంతు చిన్న రుణాల ద్వారానే జరుగుతున్నాయి. అయితే, ఈ విధానంపై వినియోగదారుల హక్కుల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీనివల్ల లక్షలాది మంది వినియోగదారులను రుణ సంస్థలు ఇబ్బందులకు గురిచేసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నాయి. "ఈ విధానం అత్యవసరమైన టెక్నాలజీని ఒక ఆయుధంగా మారుస్తుంది. రుణం తిరిగి చెల్లించే వరకు ప్రజల జీవనోపాధి, విద్య, ఆర్థిక సేవలకు దూరం చేస్తుంది" అని క్యాష్‌లెస్ కన్స్యూమర్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ ఎల్. ఆరోపించారు.

# చిగురుమామిడి మండలంలో నిండిన కుంటలు, చెరువులు..



## పరవళ్లు తొక్కుతున్న అలుగులు

## పలు గ్రామాల రాకపోకలకు అంతరాయం

**చిగురుమామిడి,తెలంగాణ దిశ:** చిగురుమామిడి మండలంలో రాత్రి కోసిన భారీ వర్షానికి కుంటలు, చెరువులు నిండాయి. పలు గ్రామాలకు రాకపోకలు అంతరాయం ఏర్పడింది. పలు ఇళ్లలోకి, పాఠశాలకు, దేవాలయాల్లో నీరు చేరాయి. ఇందుర్తి ఎల్లమ్మ వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఇందుర్తి నుండి కోహెడ వెళ్లే ప్రధాన రహదారి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అటువైపుగా వెళ్లకుండా అధికారులు కంచ ఏర్పాటు చేశారు. ఓగులాపూర్ నుండి మండల కేంద్రానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. రేకొండ నుండి మొగిలిపాలెం వెళ్లే రహదారి కల్వర్టు వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో శుక్రవారం రాకపోతే నిలిచిపోయాయి. గాగిరెడ్డిపల్లి లోని బోల్లోని పల్లెలో కెనాల్ కాలువ తెగి ఊరిలోకి నీరు రావడంతో ఇళ్లలో నీళ్లు చేరాయి. సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలోకి వరద నీరు చేరడంతో సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఇందుర్తి ప్రభుత్వ పాఠశాలలో నీరు చేరడంతో తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో మధుసూదన్, ఎంపిఓ రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. రామంచలోని దేవుని చెరువు, కొత్త కుంట, నాగుల చెరువు, అమ్మ చెరువుల నుండి మత్తడి పడడంతో ఊరు చివర ఇండ్ల పక్కన ఉన్న దర్గా నుండి ఉధృతంగా వరద నీరు ప్రవహించింది. పలు పంటలు నీట మునిగాయి. మోయతుమ్మెద వాగు ఉధృతంగా ప్రవహించడంతో ప్రజలు అటువైపుగా వెళ్లేందుకు సాహసించడం లేదు. ఇందుర్తి కోహెడ మధ్య ఎల్లమ్మ వాగు గురువారం రాత్రి నుండి ఉధృతం కావడంతో సమాచారం తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్, ఎస్సై సాయికృష్ణ తోపాటు మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్, స్థానిక మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అందే సురేష్‌పరిస్థితిని పరిశీలించాలని ఆదేశించారు. దీంతోమంత్రి ఆదేశాలకు రాత్రి వాగు వద్దకు చేరుకొని కంచెను ఏర్పాటు చేశారు. ముల్కనూర్‌ఊర చెరువు,గాగిరెడ్డిపల్లి సంగోజి చెరువు అలుగులు పరవళ్ళు తొక్కుతోంది. గ్రామ ప్రత్యేక అధికారి, మండల పరిషత్ సూపరింటెండెంట్ ఖాజామోహినుద్దీన్ నీటి పరిస్థితిని పరిశీలించారు. అప్రమత్తంగా ఉండాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఆదేశించారు.

### డయేరియా ప్రభావిత ప్రాంతం న్యూ రాజేశ్వరరావు పేటలో మంత్రులు, ఎంపీ పర్యటన

**విజయవాడ,తెలంగాణ దిశ:** డయేరియా ప్రభావిత ప్రాంతం న్యూ రాజేశ్వరరావు పేటలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా, మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర, డీఎంహెచ్వో సుహాసిని పర్యటించారు. ×కేర్ అండ్ షేర్ వి. ఎమ్. సి స్కూల్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో డయేరియా బాధితులతో మాట్లాడారు,. వారి ఆరోగ్య స్థితిపై ఆరా తీసారు. జిల్లా అధికారులతో మంత్రులు, ఎంపీ సమీక్షా సమావేశంనిర్వహించారు. ×తాగునీరు, పారిశుద్ధ్యం వంటి సమస్యల పరిష్కారం కోసం అధికార యంత్రంగానికి మంత్రులు, ఎంపీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

# ఇజ్రాయిల్‌తో సంబంధాలొద్దు

## ప్రపంచ దేశాలకు 140మంది ప్రముఖ ఆర్థికవేత్తల లేఖ



న్యూఢిల్లీ: ఇజ్రాయిల్ గాజాలో 'ఆకలిని ఆయుధంగా' వినియోగించడాన్ని ఖండిస్తూ 140మంది ప్రముఖ అంతర్జాతీయ ఆర్థిక వేత్తలు ఒక ప్రకటన విడుదల చేశారు. 'ఆకలిని తీవ్రతరం చేసే ఏ విధానాన్ని అయినా' తక్షణమే నిలిపివేయాలని అంతర్జాతీయ సమాజాన్ని, అమెరికా ప్రభుత్వాన్ని వారు కోరారు. ఇజ్రాయిల్‌తో ఆర్థిక,సాంస్కృతిక, క్రీడా సంబంధాలను బహిష్కరించాలంటూ ప్రపంచ దేశాలను కోరారు. ఈ మేరకు ప్రముఖ ప్రొఫెసర్లు, పరిశోధకులు మరియు ఇతర విద్యావేత్తలు సహా 140మంది ఆర్థికవేత్తలు బుధవారం విడుదల చేసిన సంయుక్త ప్రకటనపై సంతకాలు చేశారు. "ఆక్రమణలు, మారణ హోమానికి నిధులు సమకూర్చే ఆర్థిక వ్యవస్థ" నుండి వైదొలగాలని వారు పిలుపునిచ్చారు. గత రెండేళ్లుగా ప్రజల జీవితాలను, సమాజాన్ని, పాలస్తీనా భవిష్యత్తును తీవ్రంగా నాశనం చేసినందుకు ఇజ్రాయిల్ ప్రభుత్వాన్ని జవాబుదారీ చేయాలని అంతర్జాతీయ సమాజం, అమెరికా ప్రభుత్వాన్ని వారు ఆ ప్రకటనలో కోరారు. ఇదే విషయమై 23మంది ప్రముఖ ఆర్థిక వేత్తలు ఇటీవల ఇజ్రాయిల్ ప్రధానికి, నెసెట్‌కు లేఖ రాసిన సంగతి తెలిసిందే. గాజాలో శాశ్వతంగా కరువు నెలకొనేలా, అక్కడి ప్రజలను స్థానభ్రంశులను చేసే చర్యలను ఇజ్రాయిల్ కొనసాగిస్తోందని ఆ లేఖ పేర్కొంది. యుద్ధాన్ని తక్షణమే ముగించడమే ప్రస్తుతం అవసరమైన చర్య అని, అదే తర్వాతి చర్యలకు నాందీ ప్రస్తావన అవుతుందని ఆర్థికవేత్తలు స్పష్టం చేశారు. గాజాలో యుద్ధాన్ని ఆపాలంటూ తమ తమ దేశాల్లోని ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని, ఆ మేరకు డిమాండ్లు చేయాలని వారు పలువురు నేతలను, ఆర్థిక సంస్థలను కోరారు.

# ధరణిలో మాయమైన కోట్లాది ఎకరాలు

## నాలుగు జిల్లాల్లో కనిపించని లెక్కలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** కాళేశ్వరం పెద్ద స్కామని.. అందులో వేలకోట్ల అక్ర మాలు జరిగాయని రేవంత్ నుంచి మొదలు పెడితే ఉత్తంకుమార్ రెడ్డి వరకు ఆరోపిస్తుంటారు. దాని తర్వాత గొర్రెలు.. ఫార్ములా ఈ రేస్ కుంభకోణాలు ఉంటాయని అంటుంటారు. వాస్తవానికి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజలు అసలు విషయాన్ని మర్చిపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ధరణి గురించి గులాబీ నేతలు గొప్పగా చెప్పుకున్నారు. తెలంగాణ భూ రికార్డులు మొత్తం డిజిటలైజ్ చేసామని.. వాటిని సరికొత్తగా మార్చామని వివరించారు. కానీ ఆ ధరణి పెద్ద మోసమని.. అందులోనే పెద్ద వ్యవహారం ఉందని అప్పట్లోనే ఆరోపణలు వినిపించాయి. ఇప్పటికీ కూడా ధరణి పాపాలు తెలంగాణ రైతుల ఉసురు తీసుకుంటూనే ఉన్నాయి. తాజాగా దీనికి సంబంధించి ఒక కీలక విషయం బయటకు వచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో ధరణి రాక ముందుకు పట్టా భూములు 1.30 కోట్ల ఎకరాల వరకు ఉండేవి. ధరణి వచ్చిన తర్వాత ఏకంగా 25 లక్షల ఎకరాలకు పట్టా భూములు పెరిగాయి. ఫలితంగా 1.55 కోట్ల ఎకరాలకు పట్టా భూములు పెరిగిపోయాయి. ఇదే సమయంలో ప్రభుత్వ, అటవీ, దేవాదాయ, వివాదాస్పద, వక్ఫ్ భూములు మాయమయ్యాయి. ధరణిలో భూములు మాయమైన జిల్లాల జాబితాలో రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్ గిరి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాలలో అత్యధికంగా భూములు మాయమైనట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతాలలో భూముల ధరలు అధికంగా ఉండడంతోనే మాయమైనట్టు తెలుస్తోంది. కొన్ని జిల్లాలలో కలెక్టర్లు నోటిఫై చేయడానికి నిరాకరించిన భూములను కూడా టీజీటీఎస్ ద్వారా తమకు అనుకూలంగా మార్చుకున్నట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ ను ఓ ప్రైవేట్ సంస్థ నిర్వహించింది. గత సర్కార్ పెద్దలు, చీఫ్ సెక్రటరీ నుంచి వచ్చిన ఆదేశాల మేరకే భూములలో మార్పులు చేసినట్టు తెలుస్తోంది. మరోవైపు భూముల నిర్వహణకు సంబంధించి చేసిన ఫోరెన్సిక్ ఆడిట్ కంటే ముందే టెర్రాసిస్ అనే సంస్థ ఈ వ్యవహారాన్ని అధికారులకు చెప్పింది. మార్చిన భూములకు సంబంధించిన వివరాలను ఇప్పటికే ప్రభుత్వానికి అందించింది. కాళేశ్వరం కేసును ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థ చేతిలో పెట్టింది రేవంత్ ప్రభుత్వం. ఇంకా కొన్ని కేసులను కూడా కేంద్ర దర్యాప్తు సంస్థకు ఇవ్వడానికి రెడీగా ఉంది. అసలు గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన కుంభకోణాల కంటే అతి పెద్ద మాయాజాలం ధరణి. ఇన్ని వివరాలు తెలిసాయి కాబట్టి రేవంత్ ప్రభుత్వం ఇప్పటికైనా గులాబీ నేతలను బయటికి లాగుతుందా.. కటకటాల వెనక్కి పంపుతుందా.. అర్హులైన వారికి న్యాయం చేస్తుందా.. ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాలి.

# టమోటా ధర పతనం..!

## మార్కెట్‌లో కిలో రూ.2

## బహిరంగం మార్కెట్లో రూ.20

## గిట్టుబాటు కాదంటూ రైతులు ఆందోళన



**పత్తికొండ ,తెలంగాణ దిశ:** పత్తికొండ వ్యవసాయ మార్కెట్ లో రోజు రోజుకు టమోటా ధర పూర్తిగా పతనం కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగుచేసిన పంట చేతికొచ్చే సమయానికి ధర లేకపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. గత పది రోజుల కిందట ఆశాజనకంగా ధర పలకడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. మార్కెట్‌కు గురువారం రోజు సుమారు 250 క్వింటాళ్లు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో వ్యాపారస్తులు కిలో టమోటా రూ.20 అమ్ముతున్నారు. టమోటా మార్కెట్లో కిలో రూ.2 నుంచి రూ.5 లోపే వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం రూ.10 గిట్టుబాటు ధర కూడా లభించడం లేదంటూ రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. వ్యాపారస్తులు రైతులను నట్టేట ముంచుతూ ఇష్టానుసారంగా కొనుగోలు చేయడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. జతబాక్స్ 50 కిలో రూ.60, రూ.80 మించకుండా కొనుగోలు చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. కోత కోసి మార్కెట్ తెచ్చిన రవాణా చార్జీలు కూడా రావడం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరా టమోటా పంట సాగు చేయడానికి సుమారు రూ.60 వేల వరకు పెట్టుబడి ఖర్చు వస్తుంది. రాబోయే రోజుల్లో మార్కెట్లో ధరలు పతనమైతే సాగుచేసిన పంటలకు అప్పులు కూడా తీర్చలేమంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యాపారస్తులు టమోటా కొనుగోలు చేసి హైదరాబాద్, మహారాష్ట్ర ,వరంగల్, అదిలాబాద్ , రంగారెడ్డి ,తమిళనాడు మహానగరాలకు సరఫరా చేస్తున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సరుకు అమ్ముడు పోవడం లేదంటూ వ్యాపారస్తులు అంటున్నారు. టమోటా పంట వర్షానికి తడవడంతో టమోటాలు నాణ్యత పూర్తిగా దెబ్బతింటుందంటున్నారు. ధరలు లేనప్పుడు టమోటా కొనుగోలు చేస్తే తీవ్రంగా నష్టపోతామంటూ వ్యాపారులు తెలిపారు. వర్షాలు, పండగలు వచ్చినప్పుడల్లా టమోటా ధర పతనమవుతుందని రైతులు చెబుతున్నారు. కనీసం గిట్టుబాటు ధరతోనైనా కొనుగోలు చేయాలని రైతుల కోరుతున్నారు.

# స్వస్థలాకు సేఫ్ గా ఆంధ్రులు..

**విజయవాడ,తెలంగాణ దిశ:** ఏపీ మంత్రి నారా లోకేష్ కృషి ఫలించింది. ఆయన చొరవతో నేపాల్ నుంచి ఏపీ వాసులు క్షేమంగా చేరుకున్నారు. నేపాల్ లో ఆందోళనలు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. హింసతో నేపాల్ అట్టుడుకి పోతోంది. ఈ నేపథ్యంలో నేపాల్ వెళ్లిన తెలుగు ప్రజల భద్రతపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అయ్యింది. నేపాల్ వెళ్లిన బాధిత కుటుంబాలు ఆందోళనతో ఉన్నాయి. ఈ తరుణంలో నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని రక్షించేందుకు మంత్రి నారా లోకేష్ రంగంలోకి దిగారు. ఢిల్లీలో ఏపీ భవన్‌తో పాటు నేపాల్ లో ఉన్న భారత రాయబార కార్యాలయం తో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకున్నారు. నేరుగా బాధితులతో వీడియో కాల్ లో మాట్లాడుతూ తగు జాగ్రత్తలు సూచించారు. అక్కడ నుంచి స్వస్థలాలకు క్షేమంగా బయలుదేరేలా ఏర్పాట్లు చేయడంలో నరాల్లోకే సక్సెస్ అయ్యారు. కూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న క్రమంలో 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' పేరుతో అనంతపురంలో కూటమి ప్రభుత్వం విజయోత్సవ సభ నిర్వహించిం ది. అయితే ఆ సభకు మంత్రి నారా లోకేష్ వెళ్లలేదు. సచివాలయంలో ఏర్పాటు చేసిన వార్ రూమ్ నుంచి సహాయక చర్యలను పర్యవేక్షించా రు. ఈచర్యలు ఫలించి నేపాల్ లో చిక్కుకున్న తెలుగు ప్రజలు స్వదే శానికి పయనం అవుతున్నారు. నేపాల్ లో 12 ప్రాంతాల్లో 217 మంది ఏపీ వాసులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిని ఏపీకి రప్పించేందుకు చర్యలు ప్రారంభించారు. తొలివిడతగా నేపాల్ లోని హెటౌడా నుంచి 22 మంది ఏపీ వాసులను సురక్షితంగా బీహార్ సరిహద్దు ప్రాంతాలకు తీసుకొచ్చారు. అక్కడ నుంచి ఏపీకి రప్పించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. తమను క్షేమంగా తీసుకురావడంపై ఏపీ ప్రజలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వ ఎరోవైపు ఖాట్మండు పరిసరాల్లో ఉన్న 173 మందిని తరలించేందుకు గురువారం ఉదయం 10 గంటలకు ప్రత్యేక విమానం ఢిల్లీ నుంచి నేపాల్ వెళ్లింది. అక్కడ కర్ఫ్యూ సడలించిన వెంటనే ఏపీకి బయలుదేర నుంది. మిగతా 173 మందిని విశాఖ, వారికి ధైర్యం చెప్పారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి క్షేమంగా తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేక విమానాలు కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారి కోసం ఢిల్లీలోని ఏపీ భవన్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. +91 98183 95787 నంబర్ను అందుబాటులో ఉంచారు. 24 గంటలు సేవలందించేలా ప్రత్యేక కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ అక్కడ కొనసాగుతోంది. నేపాల్ లో చిక్కుకున్న బాధితులు నేరుగా సంప్రదించే వీలుగా ఏర్పాట్లు చేశారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్,తెలంగాణ దిశ:** మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు.

ప్రైవేట్ మెడికల్ స్టోర్స్ లోనూ ముమ్మరంగా తనిఖీలు చేపట్టి డ్రగ్స్ అమ్మకాలను పరిశీలించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి కేవలం డ్రగ్స్ పైనే కాకుండా మద్యపానం, ధూమపానం అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.


పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ పోలీసు శాఖ తరఫున విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామని, డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే డ్రగ్స్ డిడక్షన్ కిట్లు తెప్పించామని, అవసరానికి అనుగుణంగా మరిన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగంపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేపాల్ పరిణామాలు



మన పొరుగుదేశం నేపాల్‌లోని పరిణామాలు ఆ దేశ పాలకులకే కాదుబీ ఏ దేశ పరిపాలకులకైనా గుణపాఠాలు. ప్రజల అవసరాలను, ఆకాంక్షలను పట్టించుకోకుండా, ఆఖరికి వారి నిరసన స్వరాల మీద కూడా నిర్బంధం ప్రయోగిస్తే అసంతృప్తీ, ఆగ్రహమూ ఏ రీతిన పెచ్చరిల్లుతాయో చెప్పటానికవి ఉదహరణీయ ఉదంతాలు. పెనంలోంచి పొయ్యిలో పడ్డం చందంగా కొన్ని తిరోగామిశక్తులు మళ్లీ రాచరిక పాలన కావాలని రచ్చకు దిగటం ప్రమాదకర పరిణామం. అయితే, దీనికి మద్దతు పలకకుండా జెన్ జెడ్ ఆందోళనకారులు తాత్కాలిక ప్రధానిగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీలా కర్కి పేరును ప్రతిపాదించినట్టు వార్తలు వచ్చాయి. ఏదేమైనా తక్షణమే నేపాల్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరగాలి. సుదీర్ఘ కాలం పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్యాన్ని, లౌకిక విలువలనూ పరిరక్షించుకునేందుకు ఆ దేశ యువతా, ప్రజాస్వామికవాదులూ కంకణబద్ధులై ఉండాలి. నేపాల్ మన పక్క దేశం మాత్రమే కాదుబీ చారిత్రికంగా, సాంస్కృతికంగా మనతో ఎంతో అవినాభావ సంబంధం ఉన్న దేశం. అనేక ఏళ్ళ పాటు రాచరిక పాలనలో మగ్గి, ప్రజల నిరంతర పోరాటంతో 2006లోనే ప్రజాస్వామిక దేశంగా అవతరించింది. అయితే, అనేక కారణాల చేత పూర్తిస్థాయిలో ప్రజాస్వామిక వ్యవస్థలు వేళ్లూనకముందే తరచూ రాజకీయ సంక్షోభాలు సంభవించాయి. ఏదొక రూపంలో అస్థిరత, అస్తవ్యస్త పరిస్థితీ వెంటాడుతూ వచ్చింది. భూ విస్తీర్ణంలో కేవలం 20 శాతమే వ్యవసాయయోగ్యంగా ఉన్న నేపాల్‌లో పర్యాటకం ద్వారా వచ్చే ఆదాయమే ఇప్పుడు చాలామందికి ఉపాధి. మూడు కోట్ల మంది జనాభాలో 15 %-% 24 ఏళ్ల మధ్య వయస్సు గల యువతలో 20.81 శాతం నిరుద్యోగిత నమోదై ఉంది. బతుకు తెరువుకు ఏటా 8 వేల మంది వరకూ ఇతర దేశాలకు వలస పోవటం అనివార్యంగా మారింది. మరొక పక్క పాలకుల్లో అవినీతి, ఆశ్రిత పక్షపాతం పెచ్చు పెరిగాయి. వారి సంతతి విదేశాల్లో చదువూ, విహారాల పేరిట విలాస జీవితాలను అనుభవిస్తున్నారన్న ప్రచారం కూడా జన సామాన్యంలో సాగింది. సామాన్యులు, సంపన్నుల మధ్య ఆర్థిక అంతరాలు తీవ్రంగా పెరగటంబీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు దారుణంగా క్షీణించటంజెన్‌జెడ్ యువతలో తీవ్ర అసంతృప్తిని రగిల్చింది. వారి అభిప్రాయాల వెల్లడికి, అసంతృప్తి వెళ్లబోతకు సోషల్ మీడియా ఒక వేదికగా మారింది. అలాంటి కిటికీని ప్రధాని కె.పి.ఓలి ప్రభుత్వం ఈనెల 4వ తేదీన 26 అమెరికన్ సోషల్ మీడియా యాప్‌లపై నిషేధం విధించటం ద్వారా మూసివేసింది. ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టా వంటి అమెరికా ప్రసార మాధ్యమ సంస్థలు తమ చట్టాలను బేఖాతరుచేస్తుండడం వల్లే ఈచర్య అని ప్రభుత్వం వివరణ. కానీ, సోషల్ మీడియాపై నిషేధం యువత పెద్దఎత్తున రోడ్ల మీదికి రావటానికి ఉత్ప్రేరకమైంది. పేరుకుపోయిన అసంతృప్తి ఒక్కసారిగా వెల్లువలా బద్దలైంది. దానిని నియంత్రించే ప్రయత్నంలో పోలీసులు కాల్పులు జరపటం, దాదాపు 20 మంది యువకులు చనిపోవటం మరిన్ని అవాంఛనీయ పరిణామాలకు దారితీసింది. మంత్రుల మీద, రాజకీయ నాయకుల మీదా భౌతిక దాడులు జరపటం, నేతల ఇళ్లకు నిప్పు పెట్టటం, మంటల్లోనే మాజీ ప్రధాని జలనాథ్ ఖనాల్ భార్య రాజ్యలక్ష్మి చిత్రార్కర్‌ప్రాణాలు కోల్పోవటం దిశానిర్దేశం లేని దురాగ్రహ పర్వానికి ఆనవాళ్లు. 77 జిల్లాల్లో జైళ్ల నుంచి సుమారు 13 వేల మంది ఖైదీలు తప్పించుకుపోయారు. రాజకీయ నాయకులు ప్రాణాలరచేతిలో పెట్టుకొని సైనిక రక్షణ కేంద్రాల్లో తలదాచుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దేశం ఇప్పుడు సైన్యం నియంత్రణలో ఉంది. రాజధాని ఖాట్మాండు సహా అనేక పట్టణాల్లో ఇప్పటికీ కర్ఫ్యూ కొనసాగుతోంది. ఎన్నేళ్లుగానో మాటు వేసుకు కూర్చున్న రాచరిక వాదులు, ప్రతీఘాత శక్తులు పెచ్చరిల్లకముందే ప్రజాస్వామిక వాదులు వ్యవస్థ పునరుద్ధరణకు పూనుకోవాలి. ప్రజల ఆశలను, ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొని, పాలన సాగించాలి. ఇంత పెద్దఎత్తున ఎగసిన నిరసనలు, ఆందోళనలు అందరి బాగును కోరే వ్యవస్థల నిర్మాణానికి దోహదపడాలి తప్ప- ఫ్యూడల్ నిరంకుశ శక్తుల పునరుజ్జీవానికి కాదు. ఈ నేపథ్యంలో బుధవారం భారత అత్యున్నత న్యాయస్థానం మన రాజ్యాంగ వ్యవస్థల ప్రాధాన్యంపై చేసిన వ్యాఖ్య గమనార్హం. వ్యవస్థలను నిర్వీర్యం చేసి, ఏకపక్షంగా వ్యవహరిస్తే, ఆర్థిక అంతరాలను పెంచే విధానాలను అనుసరిస్తే అది దేశానికి ప్రమాదకరం అన్నది సుప్రీంకోర్టు నేపాల్ పరిణామాల ప్రస్తావన ద్వారా మన పాలకులకు చేసిన హెచ్చరిక!

# ఆటబొమ్మలతో అందమైన ఇల్లు



చిన్న పిల్లలు ఆడుకునేందుకు అవసరం ఉన్నా లేకపోయినా రకరకాల బొమ్మలు కొనేస్తుంటాం. కొన్ని రోజులకే అవి విరిగిపోవడమో, పాడైపో వడమో జరుగుతుంది. కొంత కాలం తరువాత ఏ ఉపయోగం లేనివా టిని చెత్తబుట్టలో పడేస్తాం. అయితే కేరళకి చెందిన ఓ ఇంటివారు అలా చేయలేదు. పిల్లలు ఆడిపారేసిన రకరకాల ఆటబొమ్మలతో అందమైన ఇంటిని కట్టుకున్నారు. వృత్తాకారంలో ఎటు వెళ్లినా ఇంట్లోకి వెళ్లేలా గుమ్మాలు పెట్టుకున్నారు. వారి వ్యక్తిగత గోప్యతకి భంగం కలగకుండా మంచి పడక గది నిర్మించుకున్నారు. తమ సృజనాత్మకతని పదిమందికి తెలియజేయాలని, ఇంటిని చూసేందుకు సందర్శకులకి కూడా అనుమతి ఇచ్చారు. దీంతో ఆ ఇంటి గురించి అందరికీ తెలిసింది. పిల్లలైతే తాము ఆడుకున్న వస్తువులతో కట్టిన ఆ ఇంటిని చూసి అక్కడే ఉండిపోతున్నారంట. కేరళ వడకరలో ఈ ఇంటి నిర్మాణం ఉంది. పెద్ద పెద్ద చెట్ల మధ్య కట్టిన ఈ బొమ్మల ఇంటిని 'వాల్ మేకర్స్' అనే సంస్థ ఫౌండర్ అయిన విను డానియల్, ఆయన బృందం నిర్మించింది. మొత్తం 6200 విరిగిపోయిన ఆటబొమ్మలను ఇంటి నిర్మాణం కోసం ఉపయోగించారు. వృత్తాకారంలో ఉన్న ఈ ఇంటి మధ్యలోకి, మూడు ద్వారాల గుండా వెళ్లేలా కట్టారు. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా ఉన్న పెద్ద వరండా ఇంటి అందాన్ని రెట్టింపు చేసినట్లు ఉంటుంది. ఇంటి మధ్యలో గాజు పైకప్పుతో నిర్మించిన అంతర్గత ప్రాంగణం వల్ల సూర్యకాంతి సహజంగా లభిస్తుంది. కుటుంబ సభ్యులు, సందర్శకులు ఎవరికీ ఇబ్బంది లేకుండా దేనికదే ప్రత్యేకమైన గదులు నిర్మించారు. మంగుళూరు పెంకుల మధ్య విరిగిపోయిన బొమ్మలని అందంగా, నైపుణ్యంగా అమర్చిన తీరు చూస్తే ఔరా అనకుండా ఉండలేం. అంత అందంగా, నైపుణ్యంగా వాటిని పెట్టిన విధానం పిల్లలకే కాదు, పెద్దలకి కూడా ఆశ్చర్యం కలిగిస్తుంది. విదేశీ నిర్మాణశైలి కూడా ఈ ఇంట్లో కనిపిస్తుంది. జపాన్ శైలిలో షోజి తెరలను ఉపయోగించారు. దీనివల్ల ఇల్లు చాలా చల్లగా ఉంటుంది. లైబ్రరీ, వంటగదిని చూసి, యజమానుల అభిరుచి గురించి అందరూ మాట్లాడుకుంటారు. 'టారు స్టోరీ రెసిడెన్స్'గా చలామణి అవుతున్న ఈ ఇంటి నిర్మాణంలో వాడిన ప్రతి బొమ్మ అక్కడికి వచ్చిన వారికి ఒక్కో కథ చెబుతుంటాయి.

# ఫేమస్ ఫంక్షన్ హాల్ సీజ్..

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** ప్రభుత్వ స్థలంలో నిర్మించిన చాలా వరకు నిర్మాణాలు హైడ్రా వచ్చిన తర్వాత ఒక్కోటి బయటకు వస్తున్నాయి. కొంత మంది అక్రమ కట్టాలు విషయంలో ఫిర్యాదు చేసేందుకు హైడ్రా దాక వెల్లకుండా.. ఆ పరిధి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. అక్కడ నిజంగానే అక్రమ కట్టడం జరిగిందా లేదా అనేది అధికారులు నిర్ధారించుకొని వాటిని కూల్చేస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో ఏ నిర్మాణాలు చేపట్టవద్దని ప్రభుత్వం చెబుతున్నా.. చాలా మంది పెడచెవిన పెడుతున్నారు. ఈ కోవలోకే వస్తుంది ఈ ఘటన. హైదరా బాద్ లో ఫేమస్ ఫంక్షన్ హాల్ ను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ భూములపై అక్రమ కట్టడాలు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు చర్యలు వేగవంతం చేస్తున్నారు. తాజాగా హిమాయత్‌న గర్‌లో హైదరగూడ అపోలో ఆస్పత్రి ఎదురుగా ఉన్న ఈఎఫ్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌ను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఈ స్థలం ప్రభుత్వానికి చెందిందని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో.. పోలీసులు భద్రత కల్పించగా అధికారుల బృందం స్వాధీనం చేసుకుందిఈ వ్యవహారం చాలా కాలంగా న్యాయపరమై న వివాదంలో ఉంది. ఫంక్షన్ హాల్ యజమానులు ప్రభుత్వ భూమిలో వ్యాపారం నడుపుతున్నారని గతంలో కేసు నమోదైంది. చివరికి సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా రావడంతో ఈ చర్య సపట్టారు. ఈ సందర్భంగా మజ్లీస్ నాయకులు, పోలీసుల మధ్య వాగ్వాదం కూడా చోటుచేసుకుంది. హైడ్రా ఏర్పడిన తర్వాత నగరంలో అనేక అక్రమ నిర్మాణాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటివరకు ప్రజలు అక్రమ కట్టడాలపై ఫిర్యాదులు చేసేందుకు నేరుగా హైడ్రాకు వెళ్లకపోయినా.. పరిధి రెవెన్యూ అధికారులకు సమాచారం అందిస్తే అక్కడి పరిశీలన తర్వాత నిర్మాణం చట్టబద్ధమా కాదా అనేది నిర్ధారిస్తున్నారు. అక్రమంగా తేలితే వాటిని కూల్చివేయడం లేదా స్వాధీనం చేసుకోవడం జరుగుతోంది. ప్రభుత్వం తరచూ ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తోంది. ప్రభుత్వ భూముల్లో ఎలాంటి కట్టడాలు, వ్యాపారాలు, ఫంక్షన్ హాళ్లు లేదా వాణిజ్య ప్రాజెక్టులు చేయకూడదని స్పష్టం చేస్తోంది. అయినప్పటికీ కొంతమంది పెద్దల మద్దతుతో అక్రమంగా భూములను ఆక్రమించి వాణిజ్య కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఈఎఫ్ గార్డెన్ ఘటన కూడా అదే తరహాలో వెలుగులోకి వచ్చింది. అనేక ప్రాంతాల్లో ఇలాంటి కేసులు బయటపడుతున్నాయి. శివార్లలో గాని, వాణిజ్య కేంద్రాల్లో గాని అక్రమ కట్టడాలు గుర్తించిన వెంటనే హైడ్రా బృందాలు అక్కడికి చేరుకొని చర్యలు తీసుకుంటున్నాయి. ప్రజలు కూడా ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు.

## పల్లెల అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే

**కొడిమ్యాల,తెలంగాణ దిశ:** కొడిమ్యాల మండలంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పర్యటించారు ముందుగా స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో మండలానికి చెందిన 46 ముఖ్యమంత్రి సహాయ నిధి 12,16,500 విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందించారు, తరువాత కొడిమ్యాల మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించేఎస్ జి ఎఫ్ -అండర్-14అండర్ -17 క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు తరువాత దమ్మయ్యపేట గ్రామంలో వరదరాయ చెరువును పరిశీలించి త్వరతగతిన పనులు చేపడతామని తెలిపారు తరువాత అంగన్వాడీ నూతన బిల్డింగ్ భూమిపూజ చేసి ఒడ్డెర కులసంఘ భవనం ప్రారంభించారు స్థానిక మహిళల కోరికమేరకు వెంటనే కలెక్టర్ తో మాట్లాడి బ్రతుకమ్మ తెప్ప నిర్మాణంతో పాటు హైమస్ లైట్లను పండగ లోపు ఏర్పాటు చేస్తాం అని హామీ ఇచ్చారు రాబోవు రోజుల్లో దమ్మయ్య పేట గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త కార్డుల కష్టాలు



**వరంగల్,తెలంగాణ దిశ:** తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిన ప్రభుత్వం.. కొత్త వారికి కూడా సెప్టెంబర్ కోటా రేషన్ విడుదల చేసింది. అయితే వీరిలో చాలా మందికి డీలర్లు రేషన్ ఇవ్వడం లేదు. కారణం ఈకేవైసీ పూర్తి చేయకపోవడం. కొందరు ఈకేవైసీ పూర్తి చేసినా.. ఆధార్ అప్‌డేట్ లేకపోవడంతో వారి రేషన్ కార్డు ఈకేవైసీ రావడం లేదు. దీంతో వారంతా ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేసింది. జూన్ నెలలోనే మూడు నెలల రేషన్ పంపిణీ చేసిన ప్రభుత్వం తిరిగి రేషన్ పంపిణీ ప్రారంభించింది. కొత్తగా రేషన్ కార్డు పొందిన వారికి కూడా సెప్టెంబర్ నుంచి రేషన్ పంపిణీ చేస్తున్నారు. అయితే కొత్తగా కార్డు పొందిన వారితో పాటుగా.. పాత రేషన్‌కార్డు హోల్డర్లకు ఆధార్ కార్డుకు సంబంధించిన ఓ ఇష్యూ వల్ల సమస్య ఎదుర్కొంటున్నారు. దీంతో డీలర్లు వారికి బియ్యం ఇవ్వడం లేదు. ఇంతకు సమస్య ఏంటి అంటే..రేషన్‌కార్డు దారులు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని

### ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత రెండేళ్ల నుంచి చెబుతూనే ఉన్నాయి. పైగా ఈకేవైసీ అప్‌డేట్ కోసం గడువు పెంచుతూపోతున్నాయి. అయినా సరే ఇంకా కొందరు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయలేదు. అలానే తాజాగా మంజూరు చేసిన కొత్త రేషన్‌కార్డుల్లో కొత్తగా సభ్యులను చేర్చారు. వీరికి కూడా సెప్టెంబర్ నెలకు సంబంధించిన రేషన్ కోటా విడుదల చేశారు. అయితే వీరంతా బియ్యం పొందాలంటే కచ్చితంగా ఈకేవైసీ చేయించాల్సిందే అంటున్నారు డీలర్లు. చాలా వరకు జిల్లాల్లో సుమారు 80 శాతం మందికి ఈకేవైసీ పూర్తి కాగా.. మరో 20 శాతం మంది మాత్రం ఇంకా పూర్తి చేయలేదు. దీంతో వారికి రేషన్ బంద్ చేస్తామని డీలర్లు చేబుతున్నారు.అయితే వీరిలో కొందరు ఈకేవైసీ చేయించుకున్నప్పటికీ.. వీరి వేలి ముద్రలు అప్‌డేట్ కావడం లేదు. దీని గురించి ఆరా తీయగా.. సదరు వ్యక్తుల ఆధార్ కార్డు అప్‌డేట్ కాలేదని.. అందుకే వారి ఈకేవైసీ ప్రక్రియ పూర్తి కాలేదని తెలిసింది. చిన్నారులకు ఆధార్ కార్డు అప్‌డేట్ చేయకపోవడం వల్ల వారు ఈకేవైసీకి దూరం అయ్యి.. రేషన్ బియ్యం పొందలేని పరిస్థితి నెలకొంది. దీంతో వీరంతా ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. అయితే పలు జిల్లాల్లో ఆధార్ కేంద్రాలు తక్కువగా ఉండటంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కొన్ని మండలాల్లో ఆధార్ కేంద్రాలు లేవు. దీంతో వీరు ఇతర మండలాలకు వెళ్తున్నారు. దీంతో పలు ఆధార్ కేంద్రాల వద్ద జనాలు పెద్ద సంఖ్యలో క్యూ కడుతున్నారు. అధికారులు మరిన్ని ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది అంటున్నారు. దీనిపై అధికారులు స్పందిస్తూ ఆలస్యం అయినా పర్లేదు కానీ.. ప్రతి ఒక్కరు ఈకేవైసీ చేయించుకుంటే మంచిది అంటున్నారు. ఆధార్‌కు ఈ-పాస్ యంత్రాన్ని అనుసంధానం చేయడంతో.. తప్పుడు వ్యక్తులు బియ్యం తీసుకోవడానికి వీలుండదు. అందుకే కేవైసీ నిబంధన తప్పనిసరి చేశారు.

# ఎలాన్ మస్క్‌పై ఎల్లిసన్ ఆధిపత్యం..

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** ప్రపంచ కుబేరుడిగా అర్ధ దశాబ్దంపాటు కొనసాగాడు ఎలాన్ మస్క్. అయితే మస్క్ ఆధిపత్యానికి చెక్ పడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో విభేదాలు వచ్చిన కొన్ని రోజులకే మస్క్ నంబర్ వన్ స్థానం కోల్పోయాడు. ఇప్పుడు ప్రపంచ కుబేరుడిగా ట్రంప్ ఫ్రెండ్ ఒరాకిల్ సంస్థ అధినేత ఎల్లిసన్ నిలవడం చర్చనీయా ంశంగా మారింది.ఒరాకిల్ కంపెనీ ఇటీవల విడుదల చేసిన ఆదాయ నివేదిక ఆర్థిక మార్కెట్‌లో సంచలనం సృష్టించింది. కృత్రిమ మేధస్సు (ఏఐ) కస్టమర్ల నుంచి డేటా సెంటర్ సామర్థ్యానికి భారీ డిమాండ్‌తో ఒరాకిల్ షేర్లు ఒక్క రోజులో 40% పెరిగాయి. ఈ ఆర్థిక విజయం ల్యారీ ఎల్లిసన్ సంపదను 101 బిలియన్ డాలర్లకు పెంచి, 393 బిలియన్ డాలర్లకు చేర్చింది. దీంతో ఎలాన్ మస్క్‌ను (385 బిలియన్ డాలర్లను) అధిగమించి, బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో అగ్రస్థానానికి చేరాడు.

ఒరాకిల్ సీఈవో సఫ్రా కాట్జ్ ప్రకారం, కంపెనీ ఈ త్రైమాసికంలో నాలుగు బిలియన్ డాలర్ల కాంట్రాక్ట్‌లపై సంతకం చేసింది. రాబోయే నెలల్లో మరిన్ని భారీ ఒప్పందాలు ఖాయమని ఆమె తెలిపారు. ఏఐ సాంకేతికతకు సంబంధించిన డేటా సెంటర్ సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను ఒరాకిల్ సమర్థవంతంగా అందిపుచ్చుకోవడం ఈ విజయానికి ప్రధాన కారణం. ఈ వ్యూహం కంపెనీ మార్కెట్ విలువను గణనీయంగా పెంచింది, ఎల్లిసన్ సంపదను కొత్త శిఖరాలకు చేర్చింది. 81 ఏళ్ల ల్యారీ ఎల్లిసన్ 1977లో ఒరాకిల్‌ను స్థాపించాడు. 2014 వరకు సీఈవోగా సేవలందించారు. ప్రస్తుతం ఛైర్మన్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా కొనసాగుతున్న ఆయన, కంపెనీ సాంకేతిక ఆవిష్కరణలకు మార్గదర్శకుడిగా ఉన్నారు.

ఎల్లిసన్ వ్యాపార దూరదృష్టి, ఏఐ, క్లౌడ్ సాంకేతికతలపై దృష్టి సారించడం వల్ల ఒరాకిల్ ప్రపంచ టెక్ దిగ్గజంగా ఎదిగింది. ఆయన వ్యక్తిగత సంబంధాలు, ముఖ్యంగా ట్రంప్‌తో సన్నిహిత సంబంధాలు, ఒరాకిల్‌కు వ్యాపార అవకాశాలను మరింత విస్తరించాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఎలాన్ మస్క్ గతంలో ప్రపంచ కుబేరుడిగా ఆధిపత్యం చెలాయించినప్పటికీ, ఒరాకిల్ షేర్ల ఊపందిస్తూ ఎల్లిసన్ అతన్ని అధిగమించారు. టెస్లా, స్పేస్‌ఎక్స్ వంటి కంపెనీలతో మస్క్ సంపద గణనీయంగా ఉన్నప్పటికీ, ఒరాకిల్ ఇటీవలి ఆర్థిక విజయం ఎల్లిసన్‌ను ముందంజలో నిలిపింది. ఈ ఆర్థిక మైలురాయి టెక్ పరిశ్రమలో ఏఐకు పెరుగుతున్న ప్రాముఖ్యతను, అలాగే ఒరాకిల్ యొక్క వ్యూహాత్మక విజయాన్ని సూచిస్తుంది.

# ఆరోగ్యానికి చిన్నపరీక్ష!



జెస్టేషనల్ డయాబెటిస్.. మహిళల్లో గర్భధారణ సమయంలో కనిపిస్తుంది. చాలామందిలో ప్రసవం తర్వాత తగ్గిపోతుంది. కానీ, మూడింట ఒకవంతు మంది మహిళలు.. డెలివరీ తర్వాత కూడా షుగర్ వ్యాధితో బాధపడుతున్నారట. ఈ క్రమంలో కాన్పు తర్వాత 'గ్లూకోజ్ టాలరెన్స్ టెస్ట్' చేయించుకోవాలని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తున్నారు. కానీ, చాలామంది మహిళలు ఈ పరీక్షలు చేయించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. ప్రసవం తర్వాత పిల్లల కోసమే పూర్తి సమయాన్ని కేటాయిస్తూ.. తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదు. 'టాలరెన్స్ షుగర్ పరీక్ష'కు చాలామంది మహిళలు విముఖత చూపుతున్నారని తాజా పరిశోధన ఒకటి తేల్చింది. కెనడాకు చెందిన లునెన్‌ఫీల్డ్ – టానెన్‌బామ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చేపట్టిన ఈ పరిశోధన వివరాలను 'డయాబెటిస్ కేర్' ప్రచురించింది. ఇందులో పేర్కొన్న వివరాల ప్రకారం.. 'గ్లూకోజ్ టాలరెన్స్' పరీక్ష చేయించుకోవాలంటే.. బాలింతలు రాత్రిపూట ఉపవాసం ఉండి, మరుసటి రోజు ఉదయం పరీక్షకు రావాల్సి ఉంటుంది. శాంపిల్ ఇచ్చిన తర్వాత.. ఆహారం తీసుకొని, మళ్లీ రెండు గంటలపాటు వేచి ఉండి, మరోసారి రక్తం శాంపిల్ ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో, ఎక్కువ సమయంపాటు వేచి చూడటం, రాత్రిపూట ఉపవాసం.. ఇలాంటి కారణాలతో మహిళలు ఈ పరీక్ష చేయించుకోవడానికి విముఖత చూపుతున్నారట. ఈ సమస్యను గుర్తించిన అంతర్జాతీయ డయాబెటిస్ సమాఖ్య.. ఈ పరీక్ష వ్యవధిని ఒక గంటకు తగ్గించాలని సిఫార్సు చేసింది. ఇలా, ఒక గంటలో పూర్తిచేసే పరీక్ష.. రక్తంలో చక్కెర స్థాయిలను కచ్చితంగా అంచనా వేస్తుందని పరిశోధనలో తేలింది. ఇందులో భాగంగా.. 369 మంది మహిళలను ఎంపికచేసింది. వీరిలో కొందరికి ప్రసవానంతరం రెండు గంటల టాలరెన్స్ టెస్ట్ చేయగా.. మరికొందరికి గంటలో పూర్తయ్యే పరీక్ష నిర్వహించారు. ఆశ్చర్యకరంగా.. రెండు రకాల పరీక్షల ఫలితాలు సరిపోలినట్టు పరిశోధకులు వెల్లడించారు. ఈ చిన్న పరీక్షతో భవిష్యత్తులో షుగర్ వ్యాధి ముప్పు నుంచి తప్పించుకోవచ్చని చెబుతున్నారు.

# వ్యర్థం కాదు.. బలం!



చెత్తబుట్టలో పడేసే వంటింటి వ్యర్థాలు.. పెరటి మొక్కలకు బలాన్ని ఇస్తాయి. సహజసిద్ధమైన ఎరువుగా పనిచేసి.. మొక్కలు ఏపుగా పెరిగేందుకు సాయపడతాయి. మట్టిసారాన్ని పెంచడంతోపాటు రసాయనాల ముప్పునూ తగ్గిస్తాయి. మరి.. మొక్కల ఎదుగుదలను ప్రోత్సహించే ఆ పదార్థాలేంటో తెలుసుకుందామా!.%శ్రీ% ఆరోగ్యానికి మేలుచేసే గ్రీన్ టీ.. మొక్కల ఎదుగుదలలోనూ ముందుంటుంది. వేడినీటిలో ముంచి పక్కన పడేసిన 'గ్రీన్ టీ' బ్యాగుల్లోని తేయాకును ఒక గిన్నెలోకి తీసుకోవాలి. ఇది మొక్కలకు సహజ ఎరువుగా పనిచేస్తుంది. దీన్ని అలాగే మొక్కల మొదళ్లలో వేస్తే సరిపోతుంది. దీంతోపాటు ఒక లీటర్ నీటిలో కొన్ని గ్రీన్ టీ బ్యాగులు వేసి.. కొన్ని గంటల పాటు నాననివ్వాలి. ఆ తర్వాత టీ బ్యాగులను బాగా పిండేసి.. ఆ నీటిని మొక్కలపై పిచికారీ చేయాలి. ఇలా చేస్తే.. మొక్కలు మరింత ఏపుగా పెరుగుతాయి.

మొక్కలను చీడపీడల నుంచి కాపాడటంలో ఉల్లిపొట్టు కీలకపాత్ర పోషిస్తుంది. బయట పడేసే ఉల్లిపొట్టును మొక్కల పొదల్లో వేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. ఐదు లీటర్ల గోరు వెచ్చని నీటిలో 20 –30 గ్రా. ఉల్లిపొట్టు వేసి.. నాలుగు రోజులపాటు పక్కన ఉంచాలి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని మొక్కలపై పిచికారీ చేస్తే.. మొక్కలకు బలం వస్తుంది. తొక్కే కదా!' అని పారేసే అరటి తొక్కలోనూ.. మొక్కలకు అవసరమయ్యే పోషకాలు ఎన్నో ఉంటాయి.

అరటిపండు తొక్కల్ని మొక్కల మొదళ్ల వద్ద వేసి.. దానిమీద కొద్దిగా మట్టిని కప్పాలి. కొన్నిరోజులకు ఆ తొక్కలు మట్టిలో కలిసిపోయి.. ఎరువుగా మారుతాయి. ముఖ్యంగా, పూల మొక్కలు విరివిగా పూసేందుకు ఈ ఎరువు అద్భుతంగా పనిచేస్తుంది.

# వాల్ నట్స్‌ను రోజూ తింటే ఎన్ని పోషకాలు లభిస్తాయో తెలుసా..?



మన శరీరానికి పోషకాలను అందించే ఎన్నో రకాల ఆహారాలు మనకు అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా సరే తమ ఇష్టాలు, అభిరుచులకు అనుగుణంగా, తమ స్థోమతను బట్టి ఆయా ఆహారాలను తింటుంటారు. అయితే పోషకాల విషయానికి వస్తే మనకు నట్స్ ఎంతో దోహదం చేస్తాయని చెప్పవచ్చు. నట్స్‌లో వాల్ నట్స్ మనకు ఎక్కువ లాభాలను అందిస్తాయి. కానీ జీడిపప్పు, బాదంపప్పు అంటే చాలా మందికి ఇష్టంగా ఉంటుంది. వాల్ నట్స్ ను వాటి రుచి కారణంగా చాలా మంది తినరు. అయినప్పటికీ వీటిల్లోనే పోషకాలు అధికంగా ఉంటాయి. వాల్ నట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వాల్ నట్స్‌ను రోజూ నానబెట్టి తినాలని వారు సూచిస్తున్నారు. వాల్ నట్స్‌లో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి.

అధిక బరువు తగ్గుతారు..: వాల్ నట్స్‌లో ఆల్ఫా–లినోలీనిక్ యాసిడ్ (ఆలా) అనే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్ల ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తాయి. అలాగే మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తాయి. వాల్ నట్స్‌లో ప్రోటీన్ల కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి శరీర కణజాలాన్ని పునర్నిర్మించేందుకు సహాయ పడతాయి. కణజాలం మరమ్మత్తులకు గురై ఆరోగ్యంగా ఉంటుంది. కణజాలం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వాల్ నట్స్‌ను తీసుకోవాలి. వాల్ నట్స్‌లో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. దీంతో బరువు కూడా నియంత్రణలో ఉంటుంది. అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. కొవ్వు కరుగుతుంది. ముఖ్యంగా పొట్ట దగ్గర ఉన్న కొవ్వు తొలగిపోతుంది.

చర్మ సంరక్షణకు..: వాల్ నట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిల్లో విటమిన్ ఇ ఎక్కువగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా ఆరోగ్యంగా ఉంటాయి. వాల్ నట్స్‌ను తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మం కాంతివంతంగా మారి తేమగా ఉంటుంది. మృదువుగా మారుతుంది. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు. వృద్ధాప్య ఛాయలు దరిచేరవు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. వాల్ నట్స్‌లో ఫోలేట్ (విటమిన్ బి9) అధికంగా ఉంటుంది. ఇది డీఎన్ఏ ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఎర్ర రక్త కణాలు తయారయ్యేందుకు దోహదం చేస్తుంది. కనుక వాల్ నట్స్‌ను గర్భిణీలు తింటే శిశువులకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. వారిలో పుట్టుక లోపం రాకుండా చూడవచ్చు.

కండరాల పనితీరుకు..: వాల్ నట్స్‌లో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది కండరాల పనితీరును మెరుగు పరుస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు రోజూ వాల్ నట్స్‌ను తింటుంటే ప్రయోజనం ఉంటుంది. అలాగే వాల్ నట్స్‌లో ఉండే మెగ్నిషియం ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. దీని వల్ల మైండ్ రిలాక్స్ అయి రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. వాల్ నట్స్‌లో అధికంగా ఉండే ఫాస్ఫరస్ ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. వాల్ నట్స్‌ను రోజూ తినడం వల్ల వృద్ధాప్యంలో ఆస్టియోపోరోసిస్, ఆర్థరైటిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ఇలా వాల్ నట్స్‌ను రోజూ తింటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# అందానికి ఆహారం



వేసవిలో అందాన్ని కాపాడుకోవడం.. కొంచెం కష్టంగానే ఉంటుంది. ముఖ్యంగా చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే.. అదనపు జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తుంది. అయితే, బయటినుంచి ఎన్ని క్రీములు రాసినా, ఎంత మెరుగులు దిద్దినా మండే ఎండల్లో వ్యర్థమే అవుతుంది. సరైన ఆహారం తీసుకున్నప్పుడే.. వన్నె తగ్గని అందం సొంతమవుతుంది. ఈ క్రమంలో చర్మ సంరక్షణలో కొన్ని ముఖ్యమైన అంశాలను అందించే ఆహారాన్ని తీసుకోవాలని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. హైడ్రేషన్: వేసవిలో చర్మం హైడ్రేటెడ్‌గా ఉండాలంటే.. అవకాడో, పుచ్చకాయలు, దోసకాయలు, స్వీట్ పొటాటో, టమాటా, గ్రీన్ టీ.. తీసుకోవడం మంచిది. అవకాడోలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, విటమిన్లు.. శరీరానికి మరింత శక్తినిస్తాయి. ఇందులోని యాంటి ఏజింగ్ లక్షణాలు.. చర్మం ముడతలు పడకుండా కాపాడతాయి. స్వీట్ పొటాటో.. నేచురల్ సన్‌బ్లాక్‌గా పనిచేస్తుంది. చర్మాన్ని కాంతిమంతంగా మారుస్తుంది. ఇందులో అధిక మొత్తంలో లభించే బీటా కెరోటిన్.. చర్మ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. పుచ్చకాయలు, దోసకాయలు అధిక శాతం నీటితో నిండి ఉంటాయి. ఇవి చర్మాన్ని హైడ్రేట్ చేయడంతోపాటు ఇన్‌ఫ్లమేషన్, చికాకును తగ్గిస్తాయి. వడదెబ్బ వల్ల కలిగే నొప్పిని నివారిస్తాయి. విటమిన్లు: వేసవిలో దెబ్బతిన్న చర్మం మళ్లీ మెరుగ్గా మారాలంటే.. ఆహారంలో విటమిన్లు అధికంగా ఉండేలా చూసుకోవాలి. కొలాజెన్ ఉత్పత్తి కోసం ఆహారంలో విటమిన్ సి ఉండాలి.నారింజ, నిమ్మకాయలు, ద్రాక్షపండ్లలో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. క్యారెట్లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది చర్మంపై ముడతలు, గీతలు తగ్గించడంతోపాటు చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంలో ముందుంటుంది. కేల్ ఆకుకూర.. వేసవిలో అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులోని విటమిన్ ఎ.. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీన్ని సలాడ్, సూప్‌లో తీసుకోవడం ద్వారా.. ఇందులోని విటమిన్లన్నిటినీ శరీరానికి అందించవచ్చు. ఇక గ్రీన్ టీలో ఉండే శక్తిమంతమైన ఫ్లేవనాయిడ్స్.. చర్మాన్ని ఫ్రీరాడికల్స్ నుంచి రక్షిస్తాయి. చర్మం ఎక్కువగా సాగకుండా నిరోధించడం తోపాటు ముడతలు పడకుండా చూస్తాయి. ఉల్లి వెల్లుల్లి కలిపి తింటే..వంటింట్లో ఉల్లి, వెల్లుల్లి తప్పనిసరిగా ఉంటాయి. దాదాపుగా అన్ని రకాల ఆహారాల్లో వీటిని వాడుతూ ఉంటారు.

# ఉల్లి, వెల్లుల్లి కలిపితింటే!

ఏం జరుగుతుంది? ఏమైనా సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయా? దీనికి నిపుణులు చెబుతున్న సమాధానాలు ఇవిగో%ొ%రెండిట్లో పోషకాలు: ఉల్లి, వెల్లుల్లి కలిపి తినడం ఆరోగ్యానికి మంచిది. రెండిట్లోనూ యాంటి ఫంగల్, యాంటి బ్యాక్టీరియల్, యాంటి వైరల్ గుణాలు ఉంటాయి. కాబట్టి, వీటిని కలిపి తీసుకోవడం వల్ల మన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. పదేపదే జబ్బు పడకుండా ఉంటాం. మైగ్రెయిన్ నుంచి ఉపశమనం: అధిక రక్తపోటు (హైపర్ టెన్షన్) ఉన్నవాళ్లు ఉల్లి, వెల్లుల్లిని కలిపి తినాలి. ఇలా చేస్తే కొంతకాలానికి ఈ సమస్య నుంచి విముక్తి లభిస్తుందంటున్నారు నిపుణులు. అంతేకాదు, పార్శపు నొప్పి (మైగ్రెయిన్)తో బాధపడుతున్న వారికి కూడా ఈ రెండు మంచి ఔషధాలుగా పనిచేస్తాయి. అయితే, ఇలా కలిపి తినడానికి ముందు డాక్టర్ సలహా తీసుకుని ఆచరించడం మంచిది. కొలెస్ట్రాల్‌కు బై బై: శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగినప్పుడు కూడా ఉల్లి,



వెల్లుల్లి కలిపి తినడం మంచిది. ఇవి కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతాయి. శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చేస్తాయి. ఉల్లి, వెల్లుల్లిలో విటమిన్ బి, సి, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి.

# తిప్పతీగ రసంలో పసుపు కలిపి తాగితే ఎన్ని లాభాలు ఉంటాయో తెలుసా..?





## అనేక వ్యాధులు నయమవుతాయి..!

ఆయుర్వేదంలో ఎన్నో రకాల మూలికలు, మొక్కలు మనకు అందుబాటులో ఉన్నాయి. కొన్ని రకాల మొక్కలు మన ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లోనే పెరుగుతాయి. కానీ అలాంటి ఔషధ మొక్కల గురించి చాలా మందికి తెలియదు. వాటిల్లో తిప్పతీగ కూడా ఒకటి. తిప్ప తీగ కాండం లావుగా ఉంటుంది.

దీన్ని చాలా సులభంగా గుర్తించవచ్చు. ఈ మొక్క తీగ జాతికి చెందినది. మన ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లోనే పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో తిప్పతీగ మనకు ఎక్కువగా కనిపిస్తుంది. తిప్ప తీగ ఆకుల నుంచి రసం తీసి తాగవచ్చు. ఈ రసంలో కాస్త పసుపు కలిపి తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. తిప్పతీగ అనేక వ్యాధులను నయం చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

రోగ నిరోధక వ్యవస్థకు..: తిప్పతీగ రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని దాన్ని ఒక కప్పు నీటిలో కలపాలి. అందులోనే కాస్త పసుపు, మిరియాల పొడి, దాల్చినచెక్క పొడి వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజూ ఉదయం పరగడుపున తాగాలి. ఈ పదార్థాలు కొందరిలో అలర్జీలను కలిగించవచ్చు. కనుక అలర్జీ సమస్య ఉన్నవారు ఈ మిశ్రమాన్ని తాగకూడదు. ఈ విధంగా తయారు చేసిన తిప్పతీగ మిశ్రమాన్ని తాగితే అనేక లాభాలు కలుగుతాయి. ఈ మిశ్రమాన్ని సేవించడం వల్ల అనేక ఔషధ గుణాలు లభిస్తాయి. అనేక రోగాలను తగ్గించుకోవచ్చు. దీంతో రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరిగి శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఎలాంటి రోగం అయినా సరే తగ్గిపోతుంది.


కీళ్లు, మోకాళ్ల నొప్పులకు..: తిప్పతీగ మిశ్రమంలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. దీంతో ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల సమస్యతో బాధపడుతున్నవారు రోజూ ఈ మిశ్రమాన్ని తాగితే ఫలితం ఉంటుంది. ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే మోకాళ్ల నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఈ మిశ్రమాన్ని సేవించడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు ఉండవు. అలాగే కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు ఈ మిశ్రమాన్ని సేవిస్తుంటే ఎంతో ఫలితం ఉంటుంది.

డయాబెటిస్ అదుపులో..: తిప్పతీగలో షుగర్‌ను తగ్గించే గుణాలు ఉంటాయి. అలాగే ఈ మిశ్రమంలో కలిపిన అన్ని పదార్థాలు కూడా షుగర్‌ను గణనీయంగా తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ మిశ్రమాన్ని రోజూ సేవిస్తుంటే షుగర్‌ను కంట్రోల్ చేయవచ్చు. దీంతో డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

తిప్పతీగ, పసుపులో యాంటీ బ్యాక్టీరియల్,

యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక ఈ మిశ్రమాన్ని సేవిస్తుంటే మొటిమలు, వాపులు తగ్గుతాయి. ముఖంపై ముడతలు, మచ్చలు తగ్గిపోతాయి. చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తుంది. చర్మం మృదువుగా కూడా ఉంటుంది. ఈ మిశ్రమం ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ మీరు ఏదైనా వ్యాధికి మందులను వాడుతుంటే ఆయుర్వేద వైద్యులను సంప్రదించి దీన్ని వాడడం ఉత్తమం. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశం ఉంటుంది.

# సోప్ నెయిల్స్ చూశారా?!



నో మేకప్ లుక్ ఇప్పుడు ట్రెండింగ్. ఇంతకు మునుపులా లేయర్లు లేయర్లు మేకప్ వేసుకుని హీరోయిన్‌లా కనిపించాలన్న ట్రెండు పోయి, హీరోయిన్లు కూడా మేకప్ లేకుండా కనిపించాలనుకునే రోజులు వచ్చాయి. మనిషి ఎంత నేచురల్‌గా కనిపిస్తే అంత అందం అన్నట్టు భావిస్తున్నారిప్పుడు. గోళ్ల విషయంలోనూ అచ్చం అదే పోకడ వచ్చింది. 'సోప్ నెయిల్స్' ఫ్యాషన్ మనకు ఆ విషయాన్నే చెబుతుంది. చూడగానే లేతగులాబీ రంగులో,తెల్లగా, ఆరోగ్యంగా, అప్పుడే మెనిక్యూర్ చేసిన గోళ్లలా శుభ్రంగా కనిపించడం వీటి ప్రత్యేకత. ఇందుకోసం లేత రంగుల్లో (న్యూడ్‌షేడ్స్) ఉండే మ్యాటీ ఫినిష్ గోళ్ల రంగుల్ని ఎంచుకుంటున్నారు. పైన గాజులా కనిపించాలనుకుంటే గ్లాసీ ఫినిష్ కోట్‌కు ఓటువేస్తున్నారు.కొంతమంది సబ్బు నురగల్ని పోలినట్టు లైట్‌గా కోట్‌నువేస్తున్నారు. ఫేక్‌నెయిల్స్ అదేనండీ ఆర్టిఫీషియల్ గోళ్లు పెట్టుకున్నా వాటిని ఇలాగే సింపుల్‌గా కనిపించేలా ముస్తాబు చేస్తున్నారు. ఫ్యాషన్‌లేదా సింపుల్ లుక్ ఏదైనా అప్పుడే స్నానంచేసినట్టు శుభ్రంగా కనిపించే ఈ గోళ్లు చక్కగా సరిపోతాయి. ఆరోగ్యమే అసలైన అందం మరి అంటున్నాయన్న మాట ఈ ట్రెండింగ్ సోప్ నెయిల్స్!

# 'బరువెక్కుతున్న' భారత్



భారత్ ఊబకాయుల నిలయంగా మారుతున్నదని లాన్సెట్ నివేదిక హెచ్చరించింది. 2050 నాటికి దేశంలో 45 కోట్ల మంది ఊబకాయులు ఉంటారని అంచనా వేసింది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా సగానికి పైగా వయోజనులు ఊబకాయం బారినపడతారని తేల్చింది. 2021లో చైనా తర్వాత భారత్‌లోనే స్థూలకాయులు ఎక్కువగా ఉన్నారని తెలిపింది. పిండి పదార్థాలు, తీపి పదార్థాలను తినడం తగ్గించి, ప్రొటీన్లను ఎక్కువగా తీసుకోకపోతే యువత, పిల్లలు స్థూలకాయం బారిన పడే ప్రమాదం మరింత పెరుగుతుందని హెచ్చరించింది.

# శత్రువును ఏమార్చేందుకు... భారత్ డికాయ్ వ్యూహం

ఉపగ్రహాలు, డ్రోన్లు, కృత్రిమ మేధ (ఏఐ) వంటివి ఎన్ని వచ్చినా పోరాటానికి సంబంధించిన మూల సూత్రాలు మాత్రం వందల సంవత్సరాలుగా మారడంలేదు. ప్రత్యర్థి కళ్లకు గంతలు కట్టడం, బోల్తా కొట్టించడం వంటి పద్ధతులు కూడా కాలంతోపాటే ఆధునిక రూపును సంతరించుకుంటున్నాయి. ఇలాంటి ఒక మాయా యుద్ధం ద్వారా శత్రువు ఆయుధాలను వృథాగా వినియోగించేలా చేయించడంతోపాటు స్వీయ అస్త్రాలను భద్రంగా ఉంచుకునే ఎత్తుగడకు భారత్ నడుం బిగిస్తోంది. యుద్ధసమయంలో దేశాలు తొలుత.. ప్రత్యర్థికి సంబంధించిన యుద్ధ విమానాలు, గగనతల రక్షణ వ్యవ స్థలను ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తాయి.


ఇటీవలి ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ మన ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థను నాశనం చేయడానికి పాకిస్థాన్ తీవ్రంగా ప్రయ త్నించింది. దాన్ని ధ్వంసం చేశామని కూడా ఒక దశలో పాక్ సైనికాధికారులు ప్రకటించుకున్నారు.

దానికి ఖండనగా అన్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. పంజాబ్‌లోని ఆదంపుర్ వైమానిక స్థావరంలో ఎస్-400 ఆయుధ వ్యవస్థ ఎదుట నిలబడి ప్రసంగించారు. పోరాట సమయాల్లో శత్రువుల బారి నుంచి ఇలాంటి విలువైన ఆయుధ వ్యవస్థలను రక్షించుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం భారత్ డికాయ్‌లను రంగంలోకి దించబోతోంది.

**ఏమిటీ డికాయ్?**

ముమ్మూర్తులా ఒక ఆయుధ వ్యవస్థను పోలిన రబ్బరు డమ్మీని డికాయ్‌గా పిలుస్తారు. గాలితో నింపినప్పుడు అది వాస్తవ ఆయుధాన్ని పోలి ఉంటుంది. వీటిని వ్యూహాత్మక ప్రదేశాల్లో మోహరిస్తారు. వాటిని శత్రు నిఘా డ్రోన్లు, ఉపగ్రహాలు, యుద్ధవిమానాల కంటపడేలా చేస్తారు. వాస్తవ ఆయుధాలను గోప్యంగా ఉంచుతారు.

ఈ ఉత్తుత్తి ఆయుధాలను నిజమైనవిగా భ్రమపడి.. శత్రు సైన్యం వాటిపై దాడి చేస్తుంది. రాడార్లు, పరారుణ వ్యవస్థలతో పరిశీలించినప్పుడు ప్రతి ఆయుధ వ్యవస్థకూ.. దానికే ప్రత్యేకమైన ముద్ర ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అందువల్ల ఆయా డికాయ్‌లు కూడా అదే రకమైన ముద్రను వెలువరిస్తాయి. ఫలితంగా శత్రువు నిస్సందేహంగా వాటిపై విరుచుకుపడతాడు.



డికాయ్‌లను సమకూర్చుకోవాలని..

సుఖోయ్-30 ఎంకేఐ, రఫేల్, తేజస్ వంటి అగ్రశ్రేణి యుద్ధ విమానాలు, ఎస్-400 వంటి గగనతల రక్షణ వ్యవస్థలకు సంబంధించిన డికాయ్‌లను సమకూర్చుకోవాలని భారత వాయుసేన భావిస్తోంది. మొత్తం 400 డికాయ్‌లను సమీకరించాలనుకుంటోంది. సైన్యం కూడా తన అమ్ములపొదిలోని టి-90 యుద్ధ ట్యాంకుల డమ్మీలను సమకూర్చుకోవాలనుకుం టోంది. చైనా సరిహద్దుల్లో అసలైన ట్యాంకులను భారీగా భారత్ ఇప్పటికే మోహరించింది.

**రష్యా సైన్యాన్ని గందరగోళానికి గురిచేసిన ఉక్రెయిన్..**

ఉక్రెయిన్ సహా ఇటీవల జరిగిన అనేక ఘర్షణల్లో సైనికదళాలు డికాయ్ వ్యూహాన్ని అనుసరించాయి. రష్యా సైన్యాన్ని బోల్తా కొట్టించడానికి ఉక్రెయిన్ డమ్మీ ఆయుధాలను మోహరించింది. హైమార్స్ రాకెట్ వ్యవస్థ, ఎఫ్-16 యుద్ధవిమానాల డికాయ్‌లను ఉక్రెయిన్ ఉపయోగించింది. తద్వారా రష్యా సైన్యాన్ని గందరగోళానికి గురిచేసింది.

**మన కీలక ఆయుధ వ్యవస్థలు భద్రంగా..**

ప్రత్యర్థి నిఘా వ్యవస్థలను గందరగోళానికి గురిచేయవచ్చు.డమ్మీలపై దాడి చేయడం ద్వారా విలువైన ప్రిసిషన్ గైడెడ్ మ్యునిషన్ అస్త్రాలను శత్రు పక్షం వృథా చేసుకుంటుంది. వాస్తవ ఆయుధ ఉనికిని గుర్తించేందుకు మరిన్ని నిఘా మిషన్లను చేపట్టాల్సి వస్తుంది. మన కీలక ఆయుధ వ్యవస్థలు భద్రంగా ఉంటాయి. ప్రణాళిక ప్రకారం ప్రత్యర్థిపై విరుచుకుపడతాయి.

డమ్మీ సైనికులు, అట్టతో చేసిన ట్యాంకులు, నకిలీ కందకాలు..

మధ్య యుగాల్లో జరిగిన యుద్ధాల్లో.. ఉత్తుత్తి సైనిక శిబిరాలు, రాత్రివేళల్లో పెద్ద మంటలను రాజేయడం వంటి చర్యల ద్వారా తమ వద్ద భారీగా సైనిక బలగాలు ఉన్నట్లు ప్రత్యర్థిని నమ్మించేవారు. వాస్తవ బలగాల కదలికలు వైరి పక్షం కంట పడకుండా చూసేవారు. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో డమ్మీ సైనికులు, అట్టతో చేసిన ట్యాంకులు, నకిలీ కందకాలతో శత్రువులను బోల్తా కొట్టించారు. 'డెజర్ట్ ఫాక్స్'గా పేరుపొందిన రెండో ప్రపంచ యుద్ధ సమయంలో ఇలాంటి వ్యూహాన్ని అనుసరించాడు.

ఆయన ఉత్తర ఆఫ్రికాలో కలప,రబ్బరుతో చేసిన డమ్మీ ట్యాం కులు, శతఘ్నులతో ప్రత్యర్థులను ఏమార్చాడు. ఈ డమ్మీలను పగటి సమయంలో శత్రువుల కంటపడేలా చేశాడు.

స్వీయ వాస్తవ ట్యాంకు యూనిట్ల కదలికలు రాత్రివేళలో మాత్రమే ఉండేలా చూసేవాడు.శత్రువు కంటపడకుండా గోప్యంగా ఉంచగలిగేవాడు. రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా, బ్రిటన్ కూడా ఇలాంటి ప్రయోగాలు చేశాయి. నకిలీ రబ్బరు ట్యాంకులు, చెక్కతో చేసిన ఉత్తుత్తి విమానాలు, నకిలీ రేడియో సంకేతా లతో ప్రత్యర్థులను బోల్తా కొట్టించాయి. ధ్వని ఇంజినీర్లు, కళాకారులతో కదనరంగాన శత్రువును బ్రిటన్ ఏమార్చింది.



## సభలకు వచ్చే జనమంతా ఓటేయరు: కమల్‌హాసన్

విశ్వంభర, చెన్నై: బహిరంగ సభలకు, సమావేశాలకు వచ్చే జనమంతా ఓట్లు వేయరని ఎంఎన్ఎం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కమల్‌హాసన్ అన్నారు. ఇది టీవీకే అధ్యక్షుడు విజయ్‌కు మాత్రమే కాదని, తనకూ వర్తిస్తుందన్నారు. ఈమేరకు చెన్నైలో విలేకర్లతో మాట్లాడారు. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈనేపథ్యంలో విజయ్ నిర్వహిస్తోన్న ప్రచార సభలకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతున్నారు. దీనిపై రాష్ట్ర నేతలు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. దీనిపై తాజాగా కమల్ హాసన్‌కు ప్రశ్న ఎదురైంది. "సభలకు వచ్చే జనమంతా ఓటేయ్యరు. కచ్చితంగా అంతా ఓటింగ్‌గా మారదు. ఇది నాయకులందరికీ వర్తిస్తుంది. ఇందుకు విజయ్ మినహాయింపేమీ కాదు. నాతో సహా భారత్‌లో ఉన్న నేతలందరికీ ఈ మాట సరిపోతుంది" అని అన్నారు. కొత్తగా రాజకీయాల్లోకి ప్రవేశించిన విజయ్‌కు ఏం సలహా ఇస్తారని అడగ్గా.. సన్మార్గంలో ధైర్యంగా ముందుకుసాగుతూ ప్రజలకు సేవ చేయాలని సూచించారు. అందరికీ ఇదే విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు. రాజకీయ నేతలే కాదు.. సినిమా రంగంలో ఉన్నవారు విమర్శలను ఎదుర్కొంటారని అన్నారు. అప్పుడే అడుగుపెట్టిన వారిని విమర్శలు వదలవని వ్యాఖ్యానించారు. కాగా.. రెండురోజుల క్రితం తిరువారూర్‌లో జరిగిన ఓ సభలో విజయ్ మాట్లాడుతూ ఒక అనుమానం వ్యక్తం చేశారు.

## నా రీల్స్ చూడటం ఆపండి..

### - కేజ్రీవాల్‌కు ఢిల్లీ సీఎం చురకలు

ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై దిల్లీ సీఎం రేఖాగుప్తా వ్యంగ్యాస్త్రాలు విసిరారు. తన రీల్స్ చూడటం ఆపేయాలని చురకలు అంటించారు. ఇంతకీ విషయం ఏంటంటే..? రేఖా గుప్తా మాట్లాడుతున్న ట్లుగా ఉన్న ఒక వీడియోను అరవింద్ కేజ్రీవాల్ షేర్ చేశారు. ఈవీఎంలలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ చేసిన ఆరోపణలపై ఆమె మాట్లాడుతున్నట్టుగా అందులో ఉంది. "70 ఏళ్లపాటు కాంగ్రెస్ ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడినంతకాలం అంతా బాగానే ఉంది. ఇప్పుడు మేం చేస్తే మాత్రం వారు బాధపడుతున్నారు. వారు విజయం సాధిస్తే.. ప్రజాతీర్పు అంటారు. మేం గెలుపొందితే, ఈవీఎంలు హ్యాక్ అయ్యాయని ఆరోపిస్తారు. రాహుల్ గాంధీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూనే ఉంటారు" అని సీఎం చెప్తున్నట్టుగా ఆ వీడియో ఉంది. 'సీఎం ఏం మాట్లాడుతు న్నారు..?' అని ఆ క్లిప్‌ను ఎక్స్ వేదికగా కేజ్రీవాల్ పోస్టు చేశారు. అదొక ఎడిటెడ్ వీడియోఅని బీజేపీతోసిపుచ్చింది. తాజాగా ఇదే అంశంపై రేఖా గుప్తా స్పందించారు. కార్యకర్తలతో మాట్లాడుతూ.. "కేజ్రీవాల్ సర్.. నాకు సంబంధించిన రీల్స్, ఇంటర్వ్యూలు చూడటం తగ్గించుకోవాలి. మేడమ్ ఏం చెప్పారు..ఏం చెప్పలేదో తెలుసుకునేందుకు రోజంతా మీరు నా రీల్స్ చూస్తున్నారని అనుకుంటున్నాను. ఆయన నిజంగా దృష్టి పెట్టాలనుకుంటే.. వరదలతో ఇబ్బందిపడిన పంజాబ్ ప్రజల గురించి ఆలోచించండి. ఆయన బాధితుల దగ్గరకు వెళ్లినట్లు నాకైతే కనిపించలేదు" అని సెటైర్ వేశారు. పంజాబ్‌లో ఆమ్‌ఆద్మీపార్టీ అధికారంలో ఉంది.

## ఖలిస్థానీ ఉగ్రవాది ఇంద్రజీత్ సింగ్ అరెస్ట్..




ఖలిస్తానీ ఉగ్రవాది, గుర్పత్వంత్ సింగ్ పన్నూన్ బాడీగార్డ్ ఇంద్రజీత్ సింగ్ గోసల్ కెనడాలో అరెస్టు అయ్యాడు. 2023 జూన్‌లో హర్దీప్ సింగ్ నిజ్జర్ మరణం తర్వాత ఇంద్రజీత్ సింగ్ గోసల్ అమెరికా ఆధారిత ఖలిస్తానీ సంస్థ సిఖ్స్ ఫర్ జస్టిస్‌కు ప్రధాన సంస్థాపకుడిగా కొనసాగుతున్నాడు.ఈమేరకు అతడిని భారీగా ఆయుధాలు కలిగిఉన్నాడనే అభియోగంతో ఒట్టావాలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అయితే, ఈ సంవత్సరంలో ఇంద్రజీత్ సింగ్‌ను కెనడా పోలీసులు అరెస్ట్ చేయడం రెండోసారి. గత సంవత్సరం నవంబర్‌లో గ్రేటర్ టొరంటో ఏరియా (జీటీఏ)లోని ఒక హిందూ దేవాలయంలో జరిగిన హింసాత్మక సంఘటనకు సంబంధించి అతడిని అదుపులోకి తీసుకున్నారు. అక్కడ అతను హిందూ, కెనడియన్ భక్తులపై దాడి చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. అయితే, పీల్ రీజనల్ పోలీస్ అతనికి షరతులతో కూడిన బెయిల్‌ను ఇటీవలే మంజూరు చేసింది.

## పసిడి ధరలు పరుగులు...

న్యూఢిల్లీ: పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి. ఢిల్లీ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత పసిడి 10 గ్రాములకు ఏకంగా రూ.2,200 పెరిగి మరో కొత్త జీవితకాల గరిష్ట స్థాయి రూ.1,16,200కి చేరుకుంది. వెండి సైతం రూ.4,380 ర్యాలీ చేసి కిలోకి రూ.1,36,380 స్థాయిని (కొత్త ఆల్‌టైమ్ గరిష్టం) తాకింది. 'అంతర్జాతీయ మార్కెట్లలో ఉన్న బుల్లిష్ ధోరణికి అనుగుణంగా దేశీయంగానూ బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయిల్లో ట్రేడయ్యాయి. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ఈ ఏడాది చివరి నాటికి మరో రెండు రేట్ల కోతలు ఉంటాయంటూ సంకేతం ఇవ్వడం డాలర్, ట్రెజరీ ఈల్డ్స్ బలపడటాన్ని అడ్డుకుంది. ఇది పసిడి, వెండి ధరలకు మద్దతిచ్చింది' అని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. అంతర్జాతీయంగా చూస్తే బంగారం ధర 50 డాలర్లకు పైగా పెరిగి 3,760 డాలర్ల స్థాయిలో ట్రేడయ్యింది.

ఈ ఏడాది ఇప్పటి దాకా దేశీ మార్కెట్లో పసిడి ధరలు 47%, వెండి ధరలు 52% పెరగడం గమనార్హం. ముంబై: దీపావళి సందర్భంగా స్టాక్ ఎక్స్ఛేంజీలు అక్టోబర్ 21న గంట పాటు ప్రత్యేక 'మూరత్ ట్రేడింగ్' నిర్వహించనున్నాయి. మధ్యాహ్నం 1.45 గంటలకు మొదలై2.45 గంటలకు ట్రేడింగ్ ము గుస్తుందని ఎన్ఎస్ఈ, బీఎస్ఈ తెలిపాయి. ఈ



దీపావళి నుంచి సంవత్ 2082 ఆరంభం కానుంది. ఈపర్వదినం రోజు ట్రేడింగ్ చేస్తే.. వచ్చే దీపావళి వరకు లాభాలు వరిస్తాయనే నమ్మకంతో చాలా మంది మూరత్ ట్రేడింగ్‌లో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతుంటారు. గతేడాది(2024) ప్రత్యేక మూరత్ ట్రేడింగ్ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు నిర్వహించాయి.

## పతనమైన స్టాక్ మార్కెట్లు..!

భారతీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. ట్రంప్ కొత్త వీసా విధానం నేపథ్యంలో మార్కెట్లు పతనమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బీ వీసా వన్ టైమ్ ఫీజును సుమారు రూ.88లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. దాంతో ఐటీ దిగ్గజాల స్టాక్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 82,151.07 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో మొదలైంది. ఏ దశలోనూ మళ్లీ మార్కెట్లు కోలుకోలేదు. ముఖ్యంగా ఐటీ షేర్లు భారీగా పతనమయ్యాయి. టాటా కన్సల్టెన్సీసర్వీసెస్ కంపెనీలు తమ ఉద్యోగులను యూఎస్ మార్కెట్‌లో ఆన్ సైట్‌లో చేసేందుకు పంపుతుంటాయి. దీనికి హెచ్1బీ వీసాలు అవసరం. ట్రంప్ ఈ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కంపెనీలే ఈ ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. అయితే, కొత్త హెచ్1బీ దరఖాస్తుదారులకు మాత్రమే కొత్త ఫీజు వర్తిస్తుందని.. ఇప్పటికే ఉన్న వీసాదారులకు కాదని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. యూఎస్‌లోకి తిరిగి ప్రవేశించేందుకు అదనపు ఫీజులు ఉండవని.. ఇది ఐటీ కంపెనీలకు నష్టాలను పరిమితం చేస్తుంది. కానీ కంపెనీలు ఈ భారాన్ని క్లయింట్లకు బదిలీ చేయగలవా? అనేది అనిశ్చితి ఉన్నది. ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, కోఫోర్జ్ వంటి ప్రధాన కంపెనీల షేర్లు భారీగా పడిపోయాయి. ఇంట్రాడేలో 82,583.16 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,997.29 పాయింట్ల వరకు పతనమైంది. చివరకు 466.26 పాయింట్లు పతనమై.. 82,159.97 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 124.70 పాయింట్లు తగ్గి 25,202.35 వద్ద ముగిసింది. దాదాపు 1,715 షేర్లు లాభపడగా.. 2,467 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7శాతం పడిపోయాయి. ఐటీ ఇండెక్స్ 2.7 శాతం, ఫార్మా 1.2 శాతం పతనం కాగా.. పవర్ ఇండెక్స్ 1.6 శాతం, చమురు, గ్యాస్ ఇండెక్స్ 0.4 శాతం, మెటల్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగాయి. నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన షేర్లలో టెక్ మహీంద్రా, టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, సిప్లా ఉన్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఆటో, ఎటర్నల్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. ట్రంప్ పాలసీ విధానంతో అనిశ్చితి నెలకొన్నది. హెచ్1బీ వీసా విధానం కీలకం. భారతీయ ఐటీ కంపెనీలకు యూఎస్ చాలా కీలకం. ఈ కంపెనీలు తమ ఆదాయంలో ఎక్కువ భాగం యూఎస్ మార్కెట్ నుంచే వస్తుంది. కంపెనీలు తమ ఉద్యోగులను యూఎస్ మార్కెట్‌లో ఆన్ సైట్‌లో చేసేందుకు పంపుతుంటాయి. దీనికి హెచ్1బీ వీసాలు అవసరం. ట్రంప్ ఈ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కంపెనీలే ఈ ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. అయితే, కొత్త హెచ్1బీ దరఖాస్తుదారులకు మాత్రమే కొత్త ఫీజు వర్తిస్తుందని.. ఇప్పటికే ఉన్న వీసాదారులకు కాదని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. యూఎస్‌లోకి తిరిగి ప్రవేశించేందుకు అదనపు ఫీజులు ఉండవని.. ఇది ఐటీ కంపెనీలకు నష్టాలను పరిమితం చేస్తుంది.



## అమెరికా సంస్థలకూ ట్రంప్ సెగ!



న్యూయార్క్/న్యూఢిల్లీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్-1బీ వీసా ఫీజును ఏకంగా లక్ష డాలర్లకు పెంచిన విషయం తెలిసిందే. అయితే విదేశీ కంపెనీలతోపాటు స్వదేశీ సంస్థలనూ అగ్రరాజ్యాధినేత తీసుకున్న ఈ నిర్ణయం గట్టిగానే ప్రభావితం చేయనున్నది. ఇకపై నైపుణ్యం, ప్రతిభ కలిగిన విదేశీ ఉద్యోగులను పనిలో పెట్టుకోవాలంటే అమెరికాలోని సంస్థలు భారీ మొత్తాల్లో ఖర్చు చేయాల్సి వస్తున్నది మరి. ఇలా ఇతర దేశాల వర్కర్లను అమెరికాలోకి తెచ్చుకోవడానికి అక్కడి సంస్థలు ఏటా రూ.1.24 లక్షల కోట్ల (14 బిలియన్ డాలర్ల)ను హెచ్-1బీ వీసా దరఖాస్తు రుసుములుగా చెల్లించాల్సి ఉంటున్నది. అయితే అమెరికాలో ఉన్న దేశ, విదేశీ సంస్థలు స్థానికులనే ఉద్యోగాల్లోకి తీసుకోవాలనే ఈ నిర్ణయం అని ట్రంప్ సర్కారు సమర్థించుకుంటున్నా.. దీన్ని మాత్రం ఆర్థిక నిపుణులు విమర్శిస్తున్నారు. ఈ నిర్ణయం అమెరికా ఆర్థిక వ్యవస్థనూ దెబ్బతీయగలదని హెచ్చరిస్తున్నారు. అందుకు తగ్గట్టే యూఎస్ కార్పొరేట్లు పెద్ద మొత్తాల్లో వర్క్ పర్మిట్ల కోసం వెచ్చించాల్సిన పరిస్థితి రాబోతున్నదంటూ వారంతా అంచనాలు వేస్తుండటం గమనార్హం. అమెరికా సిటిజన్‌షిప్, ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) వివరాల ప్రకారం గత ఏడాది కొత్తగా 1,41,000కుపైగా హెచ్-1బీ వీసాలు జారీ అయ్యాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో వీసాల కోసం నూతన దరఖాస్తులు వస్తే.. పెంచిన ఫీజు ప్రకారం అమెరికన్ కంపెనీలు 14 బిలియన్ డాలర్లు చెల్లించాల్సి రావచ్చని ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. విదేశీ ఇంజినీర్లు, సైంటిస్టులు, కోడర్స్‌పై సిలికాన్ వ్యాలీ పెద్ద ఎత్తునే ఆధా రపడుతున్నది. అందుకే ఏటా వీరిని భారీగానే ఉద్యోగాల్లో అక్కడి కంపెనీలు నియమించుకుంటున్నాయి. ఈ క్రమంలో నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాలనూ అకౌంటెన్సీ, హెల్త్‌కేర్ తదితర రంగాలకు చెందిన కంపెనీలు విరివిగా వాడేస్తున్నాయని యూఎస్‌సీఐఎస్ తెలియజేస్తున్నది. అలాగే నిరుడు ఆమోదం పొందిన దాదాపు 4 లక్షలకుపైగా హెచ్-1బీ దరఖాస్తుల్లో ఎక్కువమంది తమ వీసాలను రెన్యువల్ చేసుకుంటున్నవారేనని తేలింది. మరోవైపు హెచ్-1బీ వీసా ఫీజు పెంపు అంశంపై చాలా అమెరికన్ సంస్థలు న్యాయ పోరాటం చేయాలని చూస్తున్నట్టు వాటి తరఫు న్యాయవాదులు చెప్తున్నారు. కోర్టుల్లో ట్రంప్ నిర్ణయాన్ని సవాల్ చేసే వీలుందంటున్నారు. ఇప్పటికే టారిఫ్‌ల రగడ కోర్టుల మెట్లెక్కిన నేపథ్యంలో ఇది మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. హెచ్-1బీ వీసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకుంటేనే లక్ష డాలర్ల ఫీజు కట్టాల్సి ఉంటుందని, కాబట్టి దేశీయ సంస్థలపై ప్రభావం తక్కువగానే ఉంటుందని భారతీయ ఐటీ పరిశ్రమల సంఘం నాస్కామ్ చెప్తున్నది. ఇప్పుడున్న వీసాదారులపై ఎలాంటి భారం పడబోదని అంటున్నది. నిజానికి ఇప్పటికే అమెరికాలోని భారతీయ, వాటి అనుబంధ సంస్థలు హెచ్-1బీ వీసాలపై ఆధారపడటం తగ్గించేశాయని, స్థానికులనే ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నాయని నాస్కామ్ గుర్తుచేసింది. 2024లో భారతీయ సంస్థలకు జారీ అయిన హెచ్-1బీ వీసాలు 10,162కు తగ్గుముఖం. 2015లో ఇవి 14,792గా ఉన్నాయి. హెచ్-1బీ వీసాల్లో 70 శాతానికిపైగా భారతీయ టెక్నాలజీ రంగ నిపుణులే తీసుకుంటున్నారు. యూఎస్‌సీఐఎస్ లెక్కల ప్రకారం 2025లో జూన్ 30నాటికి అమెజాన్‌కు అత్యధికంగా 10,044 హెచ్-1బీ వీసాలఆమోదం లభించింది. టాప్-10 కంపెనీల్లో భారత ఐటీ రంగ దిగ్గజంటీసీఎస్ (5,505) రెండో స్థానంలో ఉన్నది. తర్వాతి స్థానాల్లో మైక్రోసాఫ్ట్, మెటా, యాపిల్, గూగుల్, కాగ్నిజెంట్, జేపీ మోర్గాన్ ఛేజ్, వాల్‌మార్ట్, డెలాయిట్ కన్సల్టింగ్‌ఉన్నాయి. టాప్-20లోఇన్ఫోసిస్(2,004), ఎల్‌టీఐ మైండ్‌ట్రీ (1,807), హెచ్‌సీఎల్ అమెరికా (1,728) ఉన్నాయి.




# అఖండ 2 సినిమాపై హ్యూజ్ బజ్..!

నందమూరి బాలకృష్ణ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న అఖండ 2 సినిమా అసలైతే సెప్టెంబర్ 25న రిలీజ్ లాక్ చేసుకున్నారు. టీజర్‌తోనే సినిమాపై హ్యూజ్ బజ్ ఏర్పడేలా చేశారు మేకర్స్. సినిమాలో బాలయ్య మాస్ విధ్వంసంతో రికార్డులచెడుగుడు ఆడేస్తాడని అంటున్నారు. సం యుక్త మీనన్, ప్రగ్యా జైశ్వాల్ హీరోయిన్స్ గా నటిస్తున్న అఖండ 2కి మరోసారి థమన్ తన మాస్ డ్యూటీ చేస్తున్నాడట. అఖండ 2 సినిమాను దసరాకి రిలీజ్ ఫిక్స్ అనుకున్నా రు. కానీ సినిమా పాన్ ఇండియా వైడ్ రిలీజ్ చేసే క్రమంలో వి.ఎఫ్.ఎక్స్ వర్క్ ఇంకాస్త బాగా చేయాలని ఆలోచిస్తున్నారట. అందుకే హర్రి బర్రి అన్నట్టు కాకుండా సినిమాను అనుకున్న విధంగా అవుట్ పుట్ వచ్చే వరకు చేయాలని చూస్తున్నారు. ఈ క్రమంలో అనుకున్న సెప్టెంబర్ 25 రిలీజ్ డేట్ కూడా మారే అవకాశాలు ఉన్నాయట. ఐతే అఫీషియల్ గా చిత్ర యూనిట్ ఆ విషయాన్ని అనౌన్స్ చేయలేదు. ఐతే దసరా కి అదే సెప్టెంబర్ 25కి ఆల్రెడీ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజీ సినిమా రిలీజ్ ఫిక్స్ చేశారు.

ఓజీ సినిమాను సుజిత్ డైరెక్ట్ చేస్తున్నాడు. దానయ్య డివివి భారీ బడ్జెట్ తో ఈ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా కోసం పవర్ స్టార్ ఫ్యాన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు. రీసెంట్ గా జరిగిన వీరమల్లు ఈవెంట్ లో కూడా ఓజీఓజీ అనే కేకలు వేశారు. అఖండ2 వస్తుందో లేదోఅన్నది తెలియ దు కానీ ఓజీ మాత్రం తప్పనిసరిగా సెప్టెంబర్ 25 వచ్చి తీరుతుంది. అఖండ 2 రిలీజ్ డేట్ పై కన్ ఫ్యూజన్ ఇంకా కొనసాగుతూనే ఉంది. బోయపాటి శ్రీను ఈ సినిమా మీద స్పెషల్ ఫోకస్ తో పనిచేస్తు న్నారని తెలుస్తుంది.

రిలీజ్ డేట్‌ముఖ్యం కాదుసినిమా ఆడియన్స్ ని అలరించేలా చేయడం ముఖ్యం. అందుకే అఖండ2 రిలీజ్ పై ఇంకా స్పష్టత తీసుకోలేదు. ఒకవేళ అఖండ 2 దసరా రేసు నుంచి తప్పుకుంటే మాత్రం పవర్ స్టార్ ఓజీకి కలిసి వచ్చినట్టే. ఐతే దసరాకి అఖండ 2 మిస్ అయితే తమిళ సినిమాలు ఏవైనా వచ్చే ఛాన్స్ ఉంది.

# మీనాక్షి చౌదరి అందాల మాయ



గ్లామరస్ లుక్‌లు ఆమెకు కొత్తకాదు కానీ, ఈసారి మాత్రం మీనాక్షి చౌదరి చూపిన అటిట్యూడ్ చూస్తే ఏవరికైనా వావ్ అనిపించకమానదు. బ్లాక్ షైనీ డ్రెస్‌లో ఆమె చేసిన ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కాస్త బోల్డ్‌గా కనిపించిన మీనాక్షి స్టైలింగ్‌లోని ఫినిషింగ్, హేర్ డూ, మేకప్ అన్నీ కూడా పర్ఫెక్ట్ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఫ్రెంచ్ మ్యూజిక్‌కి స్టయిలిష్‌గా పోజులిచ్చిన ఈ ఫోటోలు యువతను ఆకర్షిస్తున్నాయి. మెడ దగ్గర నుండి స్లీవ్‌కు లూప్ లా డిజైన్ చేసిన డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏంటంటే, ఆమె కళ్ల లుక్స్. కెమెరాకి ఆమె ఇచ్చిన లుక్స్‌లో కనిపించిన కాన్ఫిడెన్స్, ఫెమినిన్ గ్రేస్ అన్నీ కలిసి ఫోటో షూట్‌ను లెవెల్ మీదకు తీసుకెళ్లాయి. అందుకే ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సినీ సెలబ్రిటీలు కూడా కామెంట్స్ చేస్తూ మీనాక్షికి ఫుల్ మార్కులు వేస్తున్నారు. కేవలం ఫోటోలు మాత్రమే కాదు, మీనాక్షి చౌదరి కెరీర్ కూడా ఇంప్రెసివ్‌గా కొనసాగుతోంది. మిస్ ఇండియా రన్నరప్‌గా గుర్తింపు పొందిన ఆమె, తన సినీ ప్రస్థానాన్ని 'ఇచట వాహనములు నిలుపరాదు' అనే చిత్రంతో ప్రారంభించారు. ఆ తరువాత 'ఖిలాడి', 'హిట్ 2', 'గుంటూరు కారం' వంటి సినిమాల్లో గ్లామరస్ పాత్రలతో ఆకట్టుకున్నారు. ఆమెకి త్వరలో విడుదల కాబోయే సినిమాలు కూడా ఓ కీలకమైన మైలురాయిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ట్రెడిషనల్ లుక్స్‌లో కృతి

లేటెస్ట్ గా కృతిశెట్టి షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో ఫ్రెష్ బ్రీజ్‌లా కనిపిస్తున్నాయి. ఫ్యాషన్ ప్రపంచంలో తనదైన మార్క్ వేసుకుంటున్న కృతి, లైట్ బ్లూ కలర్ ట్రెడిషనల్ డ్రెస్‌లో సింప్లిసిటీకి సెన్సిబిలిటీని జోడించి, స్టన్నింగ్ లుక్స్‌తో ఫ్యాన్స్‌ని ఆకట్టుకుంటోంది. ఆమె వేసుకున్న బ్యూటిఫుల్ జ్యువెలరీ, క్లోజ్ అప్ కెప్చర్స్ లో ఎక్స్‌ప్రెషన్స్‌ను ఎలివేట్ చేస్తూ, ఆమె నేచురల్ గ్లో, క్యూట్ స్మైల్ కి మిలియన్ డాలర్ అటిట్యూడ్ జతయ్యింది. ఫోటోలలో కృతి ఒకసారి మాయాజాలంలా చూస్తే, ఇంకోసారి మనసుకు హత్తుకునేలా స్మైలిస్తూ చూపించింది. ట్రెడిషనల్ దుస్తుల్లోనూ ఎంతగా స్టైలిష్ గా కనిపించొచ్చో, ప్రూవ్ చేసింది. కళ్లలో ఉన్న ఎమోషన్, ముఖంలో కనిపించే ఫ్రెష్‌నెస్ ఆమె ఫొటోలకు స్పెషల్ ఫీల్ తీసుకొచ్చింది. జువెలరీ, మేకప్, హెయిర్ స్టైల్ అన్నింటిలోనూ ఒక సాఫ్ట్ టచ్ కనిపిస్తోంది. ఫోటో గ్రఫీ, స్టైలింగ్ పరంగా కూడా ఆమె టీమ్ హైలెట్ అయింది. కృతిశెట్టి కెరీర్ విషయానికి వస్తే, ఆమె 'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 'శ్యామ్ సింగారాయ్', 'బంగార్రాజు', 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' లాంటి సినిమాల్లో నటించి, యూత్ ఆడియన్స్‌కు చేరువ అయింది. హిట్ ఆఫర్లతో పాటు, వరుసగా స్టార్ హీరోలతో కూడా అవకాశం అందుకుంటోంది. కానీ ఇటీవల వచ్చిన కొన్ని చిత్రాలు మిక్స్‌డ్ టాక్ రావడంతో,ఆమెకు హిట్ సినిమాఅవసరం అయినపరిస్థితి కనిపిస్తోం ది. ఇటీవలే మోడ్రన్ గ్లామర్ ఫోటోషూట్‌లు షేర్ చేస్తూ, యువతను, ఫ్యాషన్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది కృతి. రొటీన్ స్టైలింగ్‌కు భిన్నంగా, ట్రెడిషనల్ వేర్‌లో కూడా తనదైన మార్క్ చూపిస్తోంది. ఫ్యాన్స్ కామెంట్స్‌లో ఆమె న్యాచురల్ బ్యూటీని, నవ్వును ప్రత్యేకంగా మెచ్చుకుంటున్నారు. ఇక అప్‌కమింగ్ ప్రాజెక్ట్స్‌తో పాటు ఇలాంటి యునిక్ ఫోటోషూట్లతో కృతిశెట్టి తన మార్క్‌ను మరింత బలపర్చేందుకు ప్రయత్నిస్తోంది.



# సినిమా..

## మినీ స్కర్ట్‌లో అషు గ్లామర్ బ్లాస్ట్



టాలీవుడ్ గ్లామర్ వరల్డ్‌లో అడుగుపెట్టిన తర్వాత అషు రెడ్డి స్టైల్, స్వాగ్‌కి ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పడింది. బిగ్ బాస్ షోలో తన ఉత్సాహభరితమైన బాడీ లాంగ్వేజ్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ బ్యూటీ, తాజాగా తన గ్లామరస్ లుక్స్ తో మరోసారి నెట్టింట తెగ దూసుకుపోతోంది. షేర్ చేసిన ఫోటోషూట్‌లో అషు రెడ్డి రెడ్ కలర్ ఫ్లోరల్ టాప్, బ్లాక్ మినీ స్కర్ట్‌లో స్టన్నింగ్‌గా మెరిసిపోయింది. ఈ లుక్‌లో ఆమె వేషధారణ మాత్రమే కాదు, హైహీల్స్, హెయిర్ ఫ్లిప్, ఎక్స్‌ప్రెషన్లు అన్నీ కలసి ఒక స్టైలిష్ స్టేట్మెంట్ లా మారాయి. "నా హీల్స్ నిన్ను ఎత్తుగా చేస్తాయని నాకు తెలుసు. అనే క్యాప్షన్‌తో ఆమె పోస్ట్‌కి యూత్ నుంచి రెస్పాన్స్ జెట్ స్పీడ్‌లో వచ్చింది. వేలల్లో లైకులు, ఆకట్టుకునే కామెంట్లతో ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ లుక్ చూస్తే క్లాస్‌కు గ్లామర్ ఎలా జోడించాలో అషుతో నేర్చుకోవాలి అంటున్నారు నెటిజన్స్. ఇక అషు కెరీర్ విష యానికొస్తే, సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ బ్యూటీ, డబ్‌స్మాష్‌తో మొదలైన ప్రయాణం టీవీ నుంచి సినిమాల వరకు విస్తరించింది. బిగ్ బాస్‌సీజన్ 3 ఆమెకు మంచి గుర్తింపు తీసుకువ చ్చింది. ఆ షో ద్వారా ఆమె మాస్ ఆడియెన్స్‌లో తన ప్రత్యేకతను చూపించింది. ఆ తర్వాత కొన్ని స్పెషల్ షోలు, ఈవెంట్ హోస్టింగ్, గ్లామర్ ఫోటోషూట్లతో తనదైన గుర్తింపును క్రియేట్ చేసుకుంది. అషు రెడ్డి స్పష్టంగా తెలుసుకొని ప్రయాణిస్తున్న విషయమేమిటంటే గ్లామర్ ద్వారా క్రేజ్ తెచ్చుకుంటే దానిని మెయింటైన్ చేయడమే అసలైన ఆర్ట్. ఆమె ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్ చూస్తేనే తెలుస్తుంది.. ప్రతీ ఫోటోలో ఓ థీమ్‌ఉంటుంది, ఒక ఫీల్ ఉంటుంది. ముఖ్యంగా స్టైలింగ్, మేకప్, పోజింగ్, డ్రెస్సింగ్ డిజైన్ అన్నిటిలోనూ ఎంతో కేర్ తీసుకుంటుంది. మొత్తానికి, అషు రెడ్డి ఈ తాజా గ్లామర్ ఫోటోషూ ట్‌తో మరోసారి తన స్థాయిని నిరూపించుకుంది.

# నయన్ అతనికి ఇంప్రెస్..!

కోలీవుడ్ స్టార్ హీరోయిన్ నయనతార ఆఫ్టర్ లాంగ్ టైం తెలుగులో మెగా మూవీకి సైన్ చేసింది. మెగాస్టార్ చిరంజీవి 157 సినిమాలో చిరంజీవి సరసన నటిస్తుంది నయనతార. ఆల్రెడీ ఈ ఇద్దరు సైరా నరసింహారెడ్డి సినిమాలో కలిసి జత కట్టారు. ఆ తర్వాత మళ్లీ అనిల్ రావిపూడి సినిమాకు పనిచేస్తున్నారు. ఐతే పెళ్లి తర్వాత నయనతార చాలా సెలెక్టెడ్ గా సినిమాలు చేస్తుంది. ఇతర భాషల సినిమాలైతే మాక్సిమం కాదనేస్తుంది. కానీ చిరుతో సినిమా అది కూడా అనిల్ డైరెక్షన్ లో అనేసరికి ఆసక్తి చూపించింది. అనిల్ రావిపూడి సినిమా షూటింగ్ ఎంట్రీ తోనే నయనతార ఒక క్రేజీ వీడియోతో హాయ్ చెప్పింది. ఇక సినిమాలో ఆమె రోల్ కూడా క్రేజీగా ఉండబోతుందని తెలుస్తుంది. సినిమాలో చిరంజీవి పి.ఈ.టి మాస్టర్ గా కనిపిస్తాడట. నయన్ పాత్ర గురించి డీటైల్స్ బయటకు రాలేదు. ఐతే అనిల్ వర్కింగ్ స్టైల్ కి నయనతార ఫిదా అయ్యిందని టాక్. ఎందుకంటే అసలేమాత్రం మిస్ యూజ్ లేకుండా స్టార్ డేట్స్ ని వాడుతున్నాడట అనిల్ రావిపూడి. అందుకే నయనతారకి కూడా అతను బాగా నచ్చేశాడట. అనిల్ రావిపూడితో పనిచేసిన ఎవరైనా ఈ మాటే చెబుతారు. నయనతార తెలుగు సినిమా చేయాలనుకోవడమే షాకింగ్ థింగ్ అయితే.. సినిమా అనుకున్న విధంగా చక చకా కానివ్వడం చూసి ఆమె సర్ ప్రైజ్ అవుతుందట. స్టార్స్ ని డేట్స్ అడిగి.. దానికి ఒకటి రెండు రోజులు అదనంగా తీసుకునే డైరెక్టర్స్ ని చూశాం కానీ అనిల్ ఇచ్చిన స్టార్ డేట్స్ కి రెండు రోజుల ముందే షెడ్యూల్ పూర్తి చేస్తాడట. అందుకే అతని గురించి అందరు పాజిటివ్ గా చెప్పుకుంటున్నారు. నయనతార కూడా ఇంప్రెస్ అయ్యింది అంటే ఆమెను మళ్లీ మళ్లీ తన సినిమాల్లో తీసుకునే ఛాన్స్ ఉంటుంది.




Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215